RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి®

తెలుగు దినపత్రిక

VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 20 సంచిక:32 హైదరాబాద్, మంగళవారం, 15 జూలై 2025 పేజీలు: 12 వెల: 1.00



# రేషన్ కార్డు.. పేదవాడి ఆత్మగౌరవం: సీఎం రేవంత్ రెడ్డి

%తిరుమలగిరి: రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవం.. గుర్తింపు.. ఆకలి తీర్చే ఆయుధమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ( అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. నల్గొండ చరిత్రే.. తెలంగాణ చరిత్ర అంటే అతిశయోక్తి కాదన్నారు. ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి నేతలపై సీఎం విమర్శలు చేశారు.

"పదేళ్లు అధికారంలో ఉన్నా పేదలకు రేషన్ కార్డు, సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన భారత రాష్ట్ర సమితి నేతలకు రాలేదు. మా ప్రభుత్వం 3.10 కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తే రేషన్ దుకాణాల వద్ద బారులు తీరుతున్నారు. వ్యవసాయం దండగ కాదు.. పండగ అని గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ఇచ్చాం. దేశం తలెత్తుకునేలా వరి ధాన్యం ఉత్పత్తి చేస్తున్నాం. ప్రతిపక్ష పార్టీ నేతలు అధికారంలో ఉన్నప్పుడు గోదావరి నీళ్లు ఇవ్వలేదు.. ఇప్పుడు సీఎం వస్తే అడ్డుకుంటామంటున్నారు. గతంలో 3 రోజులు అవకాశమిస్తే తుంగతుర్తికి జలాలు తెస్తామన్నారు. పదేళ్లు అవకాశం ఇచ్చినా దేవాదుల నుంచి నీళ్లు తేలేదు" అని రేవంత్ విమర్శించారు.

# హైదరాబాద్ మహానగరంలో ఏమి జరుగుతోంది..?

( నగర యువత మత్తుకు బానిసైపోతోంది.. )

- విచ్చలవిడిగా గంజాయి సరఫరా..?
- యాంటీ నార్కోటిక్ సంస్థ కళ్లు గప్పుతున్న ఆగంతకులు..
- గల్లీల్లో, పాన్ డబ్బాల్లో, కల్లు దుకాణాల్లో అమ్మకం..
- 'వీడ్' అంటూ గంజాయిని పిలుచుకుంటారు..
- సిగరెట్స్ లో కూరుకొని బహిరంగంగానే వినియోగం..
- పెద్దవాళ్ల హస్తం ఉన్నట్టు కొన్ని ఆధారాలు..
- కోట్లలో జరుగుతున్న వ్యాపారం..
- యువత నిర్వీర్యమై.. దేశ భవిష్యత్తు చీకటి అవుతోంది..
- ఫోరమ్ ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ పరిశోధనలో వెలుగు చూసిన భయంకర వాస్తవాలు..

ప్రశ్నించే తత్వం యువతలో నిగూఢమై ఉంటుంది.. పోరాట స్ఫూర్తి నరనరానా నిబిడీకృతమై ఉంటుంది.. యువత మేల్కొంటే సమసమాజం స్థాపితమవుతుంది.. అందుకే ఓ యువతా మేలుకో అని పిలుపునిచ్చారు స్వామి వివేకానంద.. కానీ యువత నానాటికీ నిర్వీర్యమైపోతోంది.. పోరాట పటిమ నీరుకారిపోతోంది.. దీనికి కారణం ఏమిటి..? యువత నిరాశా నిస్పృహలకు గురికావడమే అన్నది మా పరిశోధనలో తేలింది.. కొంతమంది యువకులు



పుట్టుకతో వృద్ధులు అని మహాకవి శ్రీ శ్రీ అన్నదాంట్లో వాస్తవం లేకపోలేదు.. కానీ అలాంటి భయానక పరిస్థితులు కల్పించింది ఎవరు..? విస్తుపోయే వాస్తవాలు ఒక్కొక్కటిగా బయటపడుతుంటే హృదయం ద్రవించకమానదు.. భారత శక్తి పాఠకులకోసం ఫోరమ్ ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ అందిస్తున్న హృదయాంతరాళాలను తట్టి లేపే కథనం..

హైదరాబాద్, 14 జులై ( భారత శక్తి ) :

రాజకీయం అరాచకీయంగా మారిపోతోంది.. నానాటికీ విలువల వలువలు ఊడిపోతున్నాయి.. స్వార్ధపూరిత, కక్షపూరిత రాజకీయాలు నేడు రాజ్యమేలుతున్నాయి.. భారత రాజ్యాంగం రాజకీయ నాయకులకు అత్యున్నతమైన అధికారాలు కల్పించింది.. ఆ అధికారాలు ప్రజా శ్రేయస్సు కోసం వినియోగించాల్సి ఉంటుంది.. కానీ ప్రస్తుత రాజకీయాలు కీచకుల మాదిరిగా తయారైపోయాయి.. ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తున్నాయి.. కొంత మంది వయసుడిగిన మేధావులు పోరాడే శక్తి లేక ఇంటికే పరిమితమై పోతున్నారు.. దీన్ని అలుసుగా తీసుకున్న కుహనా రాజకీయ నాయకులు చెలరేగిపోతున్నారు.. అయితే ఇలాంటి దుర్మార్గులను ప్రశ్నించడం, నిలదీయడం, దారిలో పెట్టడం ఒక యువత వల్లే సాధ్యం అవుతుంది.. యువత సమ సమాజాన్ని స్థాపించే యత్నంలో విజయం సాధించిన సంఘటనలు ఎన్నెన్నో చూసాం.. అయితే ఉడుకురక్తం ప్రవహించే యువతను అణగద్రొక్కడానికి రాజకీయ నీచులు అనేకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు.. ముఖ్యంగా వారిని నిరాశా నిస్పృహలకు గురి చెయ్యడం.. మత్తుకు బానిసలను చెయ్యడం.. ఎందుకూ పనికిరాకుండా వారిని జీవశ్చవాల్లా మార్చి

మిగతా 3లో



భారత శక్తి
VOICE OF INDIAN

## బిగ్ గేమ్ షురూ..

బిహార్.. ఉత్తర భారత దేశంలో అతిపెద్ద రాష్ట్రాల్లో ఇదీ ఒకటి. ఇక్కడ బీజేపీ, జేడీయూ సంకీర్ణ ప్రభుత్వం అధికారంలో ఉంది. నితీశ్‌కుమార్ వరుసగా 15 ఏళ్లు సీఎంగా ఉన్నారు. ఈ ఏడాది చివరలో బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈసారి బిహార్‌లో ఎన్డీఏ అధికారంలో రాకుండా చేయడమే లక్ష్యంగా విపక్ష కాంగ్రెస్, ఆర్జేడీ, జన్ సురాజ్ పార్టీ ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలో మహారాష్ట్రలో హిందీ వ్యతిరేక నిరసనలు, ఏడీఆర్ ఎన్నికల సంస్కరణల వ్యతిరేకత, నార్వే రాయబారితో కిశోర్ సమావేశం రాజకీయ కుట్రల చర్చను రేకెత్తిస్తున్నాయి.కాంగ్రెస్, ఆర్‌జేడీలతో కూడిన ఇండియా కూటమి బిహారీ గుర్తింపు, సామాజిక న్యాయ ఎజెండాతో ముస్లిం, యాదవ, ఓబీసీ, ఈబీసీ ఓట్లను లక్ష్యంగా చేసుకుంది. ప్రశాంత్ కిశోర్ జన్ సురాజ్ పార్టీ అగ్రకులాల ఓట్లను చీల్చడంతోపాటు యువత, నిరుపేదలను ఆకర్షిస్తోంది. కిశోర్ జేడీయూ 25 సీట్లు దాటదని, నితీశ్ కుమార్ మళ్లీ సీఎం కాబోడని సవాల్ విసిరారు. ఇండియా కూటమి సామాజిక న్యాయ ఎజెండాతో బలమైన ఓటు బ్యాంకును ఏర్పరచగలదు. ఈ క్రమంలోనే కీలక పరిణామాలు జరుగుతున్నాయిమహారాష్ట్రలో ఉద్ధవ్ ఠాక్రే (శివసేన యూబీటీ), రాజ్ ఠాక్రే (ఎంఎన్ఎస్) హిందీని మూడో భాషగా పరిచయం చేసే ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించి, 20 ఏళ్ల తర్వాత కలిశారు. ఈ నిరసనలు మహాయుతి (బీజేపీ?శివసేన) ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, హిందీ విధానాన్ని రద్దు చేయించాయి. బిహారీలపై దాడులు ఈ నిరసనలతో ముడిపడి ఉన్నాయనే అనుమానం ఉంది. ఈ నిరసనలు బీజేపీకి రాజకీయ నష్టం కలిగించి, బిహార్ ఎన్నికల్లో బిహారీ గుర్తింపును లేవనెత్తే ఇండియా కూటమి వ్యూహానికి సహకరిస్తాయని విశ్లేషకులు భావిస్తున్నారు.ప్రశాంత్ కిశోర్‌తో నార్వే రాయబారి సమావేశం కొత్త చర్చకు దారితీసింది. నార్వే గతంలో లిబియా, ఇథియోపియా, శ్రీలంకలో ప్రభుత్వాల మార్పుకు సంబంధించిన కార్యకలాపాల్లో పాల్గొన్న చరిత్ర ఉంది. ఈ సమావేశం ఎన్డీఏను ఓడించే కుట్రలో భాగమనే ఊహాగానాలు ఉన్నాయిఅసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్ (ఏడీఆర్) బిహార్‌లో ఓటరు జాబితా సవరణను వ్యతిరేకిస్తోంది, దీనిని ఎన్డీఏ ఆమోదించింది. గతంలో ఎన్నికల బాండ్ల రద్దు, రఫేల్ వివాదంలో బీజేపీని లక్ష్యంగా చేసుకున్న ఏడీఆర్, ఇండియా కూటమికి మద్దతుగా పనిచేస్తుందనే ఆరోపణలు ఉన్నాయి. ఏడీఆర్ వ్యతిరేకత ఓటరు జాబితా సవరణను దళిత, ఓబీసీ, మైనారిటీ ఓటర్లకు వ్యతిరేకమైన చర్యగా చిత్రీకరిస్తోంది. ఇది ఇండియా కూటమికి రాజకీయంగా లాభిస్తుంది.ఎన్డీఏలో బీజేపీ 74 సీట్లతో బలంగా ఉన్నప్పటికీ, జేడీయూ 43 సీట్లతో బలహీనంగా ఉంది. చిరాగ్ పాశ్వాన్ లోక్ జనశక్తి పార్టీ 243 సీట్లలో పోటీ చేస్తామని ప్రకటించి, ఎన్డీఏ ఓట్లను చీల్చే అవకాశం ఉంది. బిహార్‌లో ఎన్డీఏను ఓడించేందుకు కాంగ్రెస్, ఆర్‌జేడీ, జన్ సురాజ్ వ్యూహాత్మక కదలికలు సాగిస్తున్నాయి. మహారాష్ట్రలో హిందీ వ్యతిరేక నిరసనలు, ఏడీఆర్ ఎన్నికల సంస్కరణల వ్యతిరేకత, నార్వే రాయబారి సమావేశం రాజకీయ కుట్రల చర్చను రేకెత్తిస్తున్నాయి. ఎన్డీఏలో అంతర్గత కలహాలు, చిరాగ్ పాశ్వాన్ స్వతంత్ర వైఖరి ఇండియా కూటమికి అవకాశం కల్పిస్తున్నాయి. అయితే, విదేశీ జోక్యం ఆరోపణలకు ఆధారాలు అవసరం.. బీహార్ ఓటర్ల జాబితాలో అనేక మంది బంగ్లాదేశ్, నేపాల్, మయన్మార్ దేశస్తులు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని ఈసీ వర్గాలు తెలిపినట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. మీడియా కథనాల ప్రకారం.. బంగ్లా, నేపాల్, మయన్మార్ దేశాలకు చెందిన అనేక మంది ప్రస్తుతం రాష్ట్రంలో నివాసముంటున్నారని సర్వేలో తేలింది.వారంతా ఆధార్ కార్డులు, నివాస ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డులు లాంటి వాటిని అక్రమ మార్గాల ద్వారా పొందినట్లు సమాచారం. సర్వే చేస్తున్న క్షేత్రస్థాయి అధికారులు ఇలాంటి వారిని అనేక మందిని గుర్తించినట్లు తెలుస్తోంది. అక్రమ ఓటర్ల పేర్లను ఆగస్టు 1 నుంచి 30 వరకు గుర్తించి జాబితా నుంచి తొలగించనున్నట్లు ఈసీ వర్గాలు తెలిపాయి. అనర్హులు, నకిలీ ఓటర్లతోపాటు విదేశీయులను ఓటర్ల జాబితా నుంచి తొలగించేడమే లక్ష్యంగా ఈ సర్వే ప్రారంభించినట్లు ఈసీ చెబుతోంది.కాగా ఇలాంటి సర్వేను చివరిసారిగా 20 ఏళ్ల క్రితం చేశారు. అప్పటి నుంచి అనుబంధ సవరణలు మాత్రమే చేపడుతున్నారు. కాగా అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని నెలలు ముందు ఈసీ ఈ ప్రక్రియను చేపట్టడంపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. ఓటర్ల జాబితా సవరణపై అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ అనే స్వచ్ఛంద సంస్థ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. ఈసీ చర్యను కోర్టు సమర్థించింది. రాజ్యాంగబద్ధమైన ప్రక్రియగా పేర్కొంది. అయితే, ఈసీ ఎంచుకున్న టైమ్ పీరియడ్‌ను మాత్రం కోర్టు ప్రశ్నించింది. బిహార్ ఎన్నికలు రసవత్తరంగా మారినప్పటికీ, ఫలితాలే ఈ రాజకీయ ఆటలో విజేతను నిర్ణయిస్తాయి.

# రెండో భూ సేకరణకు బ్రేక్..?

అమరావతి, జూలై 14

అమరావతి రెండో విడత భూ సేకరణ విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గిందా? సీఎం చంద్రబాబు పునరాలోచనలో పడ్డారా? తాత్కాలికంగా వాయిదా వేయడానికి సిద్ధపడ్డారా? క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయనున్నారా? అమరావతి రైతుల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టనున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జూన్ 25న జరిగిన క్యాబినెట్ సమావేశంలో అమరావతి భూ సేకరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. గత కొద్దిరోజులుగా అమరావతి ప్రాంతంలో అదనపు భూముల సేకరణకు సంబంధించి ప్రక్రియ ప్రారంభం అయింది. అయితే గతం మాదిరిగా అమరావతి రైతుల నుంచి అనుకున్న స్థాయిలో ఆసక్తి మాత్రం కనిపించలేదు. దీంతో తాజాగా జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ విషయం చర్చకు వచ్చింది. డిప్యూటీ సీఎం పవన్ తో పాటు మంత్రుల అభిప్రాయం మేరకు చంద్రబాబు ఈ విషయంలో వెనక్కి తగ్గినట్లు ప్రచారం సాగుతోంది.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతికి కొత్త కళ వచ్చింది. ముందుగా జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభమయ్యాయి. అమరావతి యధా స్థానానికి వచ్చింది. అదే సమయంలో గత ఏడాదిగా నిధుల సమీకరణ పై దృష్టి పెట్టింది కూటమి ప్రభుత్వం. కేంద్ర ప్రభుత్వ హామీతో ప్రపంచ బ్యాంకు తోపాటు ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంక్ నుంచి 15 వేల కోట్ల రూపాయల రుణం అందింది. ఇతర మార్గాల్లో సైతం నిధుల సమీకరణ పూర్తయింది. దీంతో టెండర్లు ఖరారు అయ్యాయి. మరో రెండు నెలల్లో వేలాదిమంది ఇంజనీర్ల పర్యవేక్షణలో అహోరాత్రులు పనులు చేయించి అమరావతి నిర్మాణ పనులను కొలిక్కి తేవాలని ప్రభుత్వం భావిస్తోంది.అయితే అంతర్జాతీయ నగరాల సరసన అమరావతిని చేర్చాలని చంద్రబాబు సర్కార్ గట్టి సంకల్పంతో ఉంది. అందుకే అదనంగా మరో 35 వేల ఎకరాల భూమిని సేకరించాలని భావించింది. అంతర్జాతీయ విమానాశ్రయం తో పాటు మరికొన్ని నిర్మాణాలను పూర్తి చేయాలని ప్రణాళిక వేసుకుంది. ఓ పదివేల ఎకరాల భూమిని ప్రభుత్వం తన వద్ద ఉంచుకోవాలని చూసింది. అయితే ఇది మంచి ఆలోచన అయినా.. అమరావతి రైతుల్లో అనేక రకాల అనుమానాలు ప్రారంభం అయ్యాయి. గత ఐదేళ్ల వైసిపి విధ్వంసాన్ని గుర్తించుకొని.. లేనిపోని ఇబ్బందులు ఎందుకన్నది అమరావతి రైతుల అభిప్రాయం. చంద్రబాబు సమర్థతపై వారికి నమ్మకం ఉన్నా.. ఒకవేళ భవిష్యత్తులో అధికారం మారితే పరిస్థితి ఏంటన్న అనుమానం మాత్రం వారిని వెంటాడుతోంది. అందుకే వారంతా ఈ అదనపు భూసేకరణను వ్యతిరేకిస్తున్నారు.తాజాగా జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఇదే విషయాన్ని ప్రస్తావించారు కొందరు మంత్రులు. అదనపు భూసేకరణకు అమరావతి రైతులు వ్యతిరేకిస్తున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రస్తావించారు. అదే సమయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సైతం స్పందించారు. అదనపు భూసేకరణ పేరుతో లేనిపోని ఇబ్బందులు ఎందుకని అన్నారు. అమరావతి రాజధాని భూ సేకరణకు సంబంధించి మంత్రులు ఇష్టారాజ్యంగా ప్రకటనలు చేయడాన్ని కూడా ప్రస్తావించారు. ఇప్పటివరకు అమరావతి రాజధానిని వ్యతిరేకించిన వైసీపీ వర్గాలకు ఇది అవకాశం ఇచ్చినట్టు అవుతుందని కూడా చెప్పుకొచ్చారు. దీంతో చంద్రబాబు ఆలోచనలో పడ్డారు. టిడిపి కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా జనసేన అధినేత పవన్ మాట్లాడిన సందర్భం కూడా ఇది తొలిసారి. దీనిపై చంద్రబాబు స్పందించారు. క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటుచేసి అమరావతి రైతుల నుంచి అభిప్రాయాలు తీసుకుందామని చెప్పారు. అందుకే ఇప్పుడు అమరావతిలో అదనపు భూసేకరణకు సంబంధించి ప్రక్రియ నిలిచిపోయినట్లు తెలుస్తోంది.

# గుడివాడలో రప్పా రప్పా రాజకీయాలు

విజయవాడ, జూలై 14

గుడివాడలో టీడీపీ, వైసీపీ మధ్య రోజంతా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గుడివాడ నియోజకవర్గంలో వైసీపీ , టీడీపీ రెండు ఒకే రోజు నియోజకవర్గ స్థాయి కార్యక్రమాలు పెట్టుకున్నాయి. బాబు షూరిటీ మోసం గ్యారెంటీ పేరుతో వైసీపీ విస్తృత స్థాయి సభ ఏర్పాటు చేసింది. ఏడాది పాలన అయిన సందర్భంగా టీడీపీ కూడా తొలి అడుగు కార్యక్రమం ఏర్పాటు చేసుకుంది. అదే సమయంలో వైసీపీ కార్యక్రమానికి కొడాలి నాని వస్తారన్న ప్రచారం జరిగింది. రప్పా రప్పా నరుకుతామని పేర్ని నాని హెచ్చరించిన వీడియో వైరల్ అయిన సమయంలో.. ఆయన కూడా వస్తారని తెలియడంతో టీడీపీ కార్యకర్తలు.. పెద్ద ఎత్తున గుడివాడలో గుమికూడారు. అదే సమయంలో మాజీమంత్రి కొడాలి నాని, సీఎం చంద్రబాబు బూట్ పాలిష్ చేస్తున్నట్లు నెహ్రూ చౌక్ సెంటర్లో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. కుప్పంలో చంద్రబాబు గెలిస్తే...బూట్ పాలిష్ చేసి కాళ్ళ దగ్గర ఉంటానంటూ కొడాలి నాని చేసిన చాలెంజ్ నిలబెట్టుకోవాలంటూ..గుడివాడ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పేరుతో ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. వైసీపీ నేతలు కూడా మోసం గ్యారంటీ ఫ్లెక్సీలు వేశారు. అయితే వాటిని టీడీపీ కార్యకర్తలు చింపేశారు. ఉద్రిక్త పరిస్థితి ఏర్పడటంతో కొడాలి నాని సమావేశానికి రాలేదు. గుడివాడ వన్ టౌన్ పీఎస్ లో సంతకం చేసి హైదరాబాద్ వెళ్లిపోయారు కొడాలి నాని. ముఖ్యమైన నాయకులు ఎవరూ రాకపోవడంతో.. ద్వితీయ శ్రేణి నేతలతోనే గుడివాడ నియోజకవర్గంలో సమావేశాన్ని పూర్తి చేశారు. రప్పా రప్పా మీతోనే మొదలు పెడుతామని.. కొడాలి నాని ముఖ్య అనుచరుడు మెరుగుమాల కాళీ సమావేశంలో హెచ్చరిచారు. అదే సమయంలో గుడివాడ పట్టణంలోని 19, 20, 23, 24వ వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ంఖూచిఅ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు తో కలిసి కూటమి ప్రభుత్వం ఏడాదిలో అందించిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రజలకు వివరించారు. వైసీపీ ముఖ్యనేతలెవరూ గుడివాడ రాకపోవడంతో.. ఉద్రిక్తలు ఘర్షణల వరకూ వెళ్లకుండా ఆగిపోయాయి.

వైరల్ గా మారిన నాని ఆడియో

ఏపీ మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత పేర్ని నాని ఏపీలో అల్లర్లకు తెరలేపాలని కుట్ర పన్నుతున్నట్లు తెలుస్తోంది. గుడివాడ వివాదంపై పేర్ని నాని ఫోన్ సంభాషణ లీక్ అయ్యింది. గుడివాడ వివాదంతో రాష్ట్రవ్యాప్తంగా అల్లర్లు సృష్టించేందుకు ప్లాన్ చేస్తున్నట్లు ఆయన మాటల్లో తెలుస్తోంది. గుడివాడ ఘటనను బీసీ మహిళపై జరిగిన దాడిగా చిత్రీకరించాలని, దాడి నారా లోకేశ్?పైకి తోసేద్దామని ఆయన అన్నారు.'గుడివాడలో జడ్పీ ఛైర్?పర్సన్? కారుపై జరిగిన దాడి ఘటనను ఓ బీసీ మహిళపై దాడి అంటూ రాష్ట్రవ్యాప్తంగా మనవాళ్లందరితో కలిసి గోల చేయించాలి. బీసీ గౌడ మహిళ అని అందరూ బయటకొచ్చి చెప్పాలి. పైనుంచి లోకేశ్ చెప్పడంతో గుడివాడ తెదేపా ఎమ్మెల్యే, అతని అనుచరులు చేశారని ప్రచారం చేద్దాంజ మన వాళ్లందరికీ మన నాయకుడి(జగన్)తో చెప్పిస్తేనే అందరూ గట్టిగా చేస్తారు. మన నాయకుడు చెబితేనే వింటారు. రాష్ట్రవ్యాప్తంగా గట్టిగా కులం పేరుతో ఆందోళనలు చేద్దాం' అని పేర్ని నాని మాట్లాడిన ఫోన్ సంభాషణ తాజాగా లీక్? అయ్యింది. కూటమి ప్రభుత్వానికి, వైకాపా మధ్య జరిగిన గొడవకు కులం రంగు పులిమి వివాదం చేయాలని నాని ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. వీడియో కాల్? లీక్? అవడంతో.. ఇదీ పేర్ని నాని నిజ స్వరూపమని కూటమి నేతలు మండిపడుతున్నారు. రాష్ట్రంలో అల్లర్లు సృష్టించాలని కుయుక్తులు పన్నుతున్నారని ఫైర్? అవుతున్నారు. నీచమైన రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. టీడీపీ నేతల్ని చంపాలని పార్టీ కార్యకర్తల్ని రెచ్చగొడుతున్నారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న కొన్ని గంటల్లోనే ఈ వీడియో కాల్? లీక్? అయ్యింది. అంతకుముందు ఆయన ఆయన తమ పార్టీ నేతలకు ప్రత్యర్థులను ఎలా చంపాలో హితబోధ చేశారు. "చీకట్లో కన్ను కొట్టి చంపేయాలి .. ఉదయమే వెళ్లి ఏమీ తెలియనట్లుగా పరామర్శించాలని" సూచించారు. ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పేర్ని నాని గతంలో కూడా టీడీపీ నాయకులపై పలుమార్లు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.

## అన్నమయ్య జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

అన్నమయ్య

అన్నమయ్య జిల్లాలో ఆదివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రాజంపేట నుంచి రైల్వేకోడూరు మార్కెట్ కు మామిడి కాయల లోడ్తో ఓ లారీ బయల్దేరింది. 16 మంది మామిడి కాయలు కోసే కూలీలు లారీపై కూర్చున్నారు. రెడ్డిపల్లె చెరువు కట్ట మీదకు రాగానే లారీ అదుపు తప్పి బోల్తా పడింది. కూలీలంతా లారీ కింద ఇరుక్కుపోయారు. అందులో ఏడుగురు మృతి చెందారు. కొంతమందికి తీవ్రగాయాలు అయ్యాయి.

## రాయచోటి రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు తీవ్రగ్భ్రాంతి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

అమరావతి జూలై 14 :-

అన్నమయ్య జిల్లాలో రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పుల్లంపేట మండలం రెడ్డిచెరువు కట్టపై మామిడి లోడుతో వెళు న్న లారీ బోల్తాపడి 9 మంది మృత్యువాత పడటంపై విచారం వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో 9 మంది చనిపోయారని, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందిస్తున్నామని అధికారులు సీఎంకు తెలిపారు. రాజంపేట నుంచి రైల్వే కోడూరుకు వీరు ప్రయాణిస్తున్న సమయంలో రాత్రి ఈ ప్రమాదం చోటు చేసుకుందని అధికారులు సీఎంకు వివరించారు. మృతులంతా రైల్వేకోడూరు సెట్టిగుంట ఎస్టీ కాలనీకి చెందిన కూలీలని తెలియడంతో సీఎం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కూలీ పనులకు వెళ్లి ఇంటికి వచ్చే సమయంలో మృత్యువాత పడటం బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గాయపడిన వారికి నాణ్యమైన వైద్య చికిత్స అందించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

# ఆచి తూచి అడుగులు వేసినా...

తిరుపతి, జూలై 14

జనసేన అధినేత పవన్ కల్యాణ్ 2014 లో పార్టీ పెట్టినా పార్టీని విస్తరించకపోవడానికి కారణం ప్రధానమైనది నేతలు పార్టీని ఇబ్బందిపెడతారనే. అందుకే ఆయన అన్ని నియోజకవర్గాల్లో ఇబ్బడి ముబ్బడిగా నేతలకు ఇన్ ఛార్జి పదవి ఇచ్చేసి జనసేన పార్టీని బలోపేతం చేయడానికి ప్రయత్నించలేదు. పార్టీ బలపడకపోయినా పరవాలేదు కానీ, నేతల వల్ల పార్టీకి, తనకు వ్యక్తిగతంగా చెడ్డపేరు రాకూడదనే గత పదేళ్ల నుంచి ఆయన ఆచితూచి నేతల విషయంలో నిర్ణయం తీసుకుంటున్నారు. తనకు నమ్మకమైన నేతలను మాత్రమే నియమించారు. అదీ తనకు సంబంధించిన వారు, దగ్గరగా ఉ న్న వారు సిఫార్సు చేసిన వారికి మాత్రమే పదవులు కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. పార్టీ పెట్టి పదేళ్లవుతున్నా జనసేన బలోపేతం పై పవన్ కల్యాణ్ దృష్టి పెట్టడం లేదని, కనీసం ఇన్ ఛార్జులను కూడా నియమించడం లేదని, పదవులను అప్పగించడం లేదన్న విమర్శలను ఆయన పెద్దగా పట్టించుకోరు. లైట్ గానే తీసుకుంటారు. పార్టీ పదవి ఇచ్చిన తర్వాత నేతలు తనకు తెలియకుండా ఏదైనాఅవినీతి ఆరోపణలను ఎదుర్కొన్నా, మరేదైనా కేసులో ఇరుక్కుంటే తన పరువు ప్రజల్లో దెబ్బతింటుందని, అందుకే తక్కువ స్థానాల్లో పోటీ చేసి అయినా పూర్తి స్థాయి విజయం సాధించి అధికారంలోకి రావాలని ఆయన తొలి నుంచి ఆలోచనలో ఉన్నారు. అందులో భాగంగానే గత ఎన్నికల సమయంలో ఎలాంటి షరతులు లేకుండా పొత్తును ప్రకటించి కేవలం 21 నియోజకవర్గాల్లోనే పోటీ చేస్తామని ప్రకటించారు. అప్పుడు కూడా ఆయన విమర్శలు ఎదుర్కొన్నారు. 21 స్థానాలను తీసుకోవడమేంటని, జనసేన కారణంగానే కూటమి ఏర్పడిందని, అందువల్ల ఎక్కువ స్థానాలను తీసుకోవాలని పవన్ కల్యాణ్ పై పలువురు కామెంట్స్ చేసినా ఆయన పట్టించుకోలేదు. ఎమ్మెల్యేలు తక్కువగా ఉంటే వారిపై నిఘా పెట్టడంతో పాటు వారి పనితీరును ఎప్పటికప్పుడు గమనించవచ్చని, ఎక్కువ సంఖ్య అయ్యే కొద్దీ సమాచారం తెప్పించుకోవడం కూడా కష్టంగా మారుతుందని, టీడీపీ, వైసీపీలకు పోటీగా జనసేన కూడా తయారవ్వడం మినహా మరొకటి ఉండదని పవన్ కల్యాణ్ చంద్రబాబుపై పెద్దగా ఒత్తిడి తేకుండానే తనకు ఇచ్చిన సీట్లతోనే సరిపుచ్చుకుని వాటన్నింటిలో అభ్యర్థులను గెలిపించుకున్నారు- ఇక ఎమ్మెల్యేల సంగతి అలా ఉంచితే పార్టీ ఇన్ ఛార్జుల విషయంలోనూ చాలా ఆచితూచి వ్యవహరించేవారు. అలాంటిది శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి కోటా వినుత విషయంలో తప్పుడు సమాచారం అందించారని కొందరు నేతలపై పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. వినుత హత్య కేసులో ఇరుక్కుని పార్టీ పరువును దిగజార్చారని, వైసీపీకి విమర్శించడానికి అవకాశాలు కల్పించినట్లయిందని కూడా పవన్ కల్యాణ్ నేతలపై మండి పడినట్లు తెలిసింది. ఇటువంటి వారికి పదవులు ఇచ్చి తప్పు చేశామని కూడా పవన్ వ్యాఖ్యానించినట్లు సమాచారం. అందుకే పవన్ కల్యాణ్ ఇకపై పదవులు ఇచ్చే సమయంలోనూ ట్రాక్ రికార్డు చూసి మరీ ఇచ్చేందుకు మరింతగా అధ్యయనం చేయాలని నేతలకు సూచించినట్లు తెలిసింది.

## కల్తీ కల్లు తాగిన భార్యాభర్తలకు అస్వస్థత

జీడిమెట్లలో కల్తీ కల్లు కలకలం రేపింది. నిజామాబాద్ జిల్లా భోపాల్‌కు చెందిన భార్యాభర్తలు రామ్ రెడ్డి నగర్‌లోని కల్లు దుకాణంలో కల్లు తాగి అస్వస్థతకు గురయ్యారు. లచ్చిరాం, సాక్రిభాయ్ దంపతులు రెండు రోజుల క్రితం గాజుల రామారంలో నివసిస్తున్న తమ కూతురు రేఖ దగ్గరికి వచ్చారు. కల్లు అలవాటు ఉండటంతో ఆదివారం సాయంత్రం వారు కల్లు తాగారు. కాళ్లు, చేతులు లాగడం, పిచ్చిగా ప్రవర్తించడంతో వారిని కుటుంబ సభ్యులు గాంధీకి తరలించారు.

# ఓటమిపై చర్చలెప్పుడు...

ఒంగోలు, జూలై 14, వైసీపీ అధినేత వైఎస్ జగన్ జిల్లాల పర్యటనలకు కొద్దిరోజులు విరామం ఇచ్చి నేతలతో సమావేశం అవ్వాలని కోరుతున్నారు. నేతలతో సమావేశమై ముందు గత ఎన్నికల్లో ఓటమికి గల కారణాలను పూర్తి స్థాయి విశ్లేషించడానికి సమయం వెచ్చించాలని నేతలు సయితం కోరుతున్నారు. గత ఐదేళ్ల పాటు పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన తప్పిదాలు, తీసుకున్న నిర్ణయాలు వంటి వాటిపై గ్రౌండ్ లెవెల్ లో ఏం జరుగుతుందన్న దానిపై నేతల నుంచి విడివిడిగా ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని కోరుతున్నారు. సమావేశాల్లో తాను చెప్పడమే కాకుండా, తాను చెప్పింది విని నేతలు వెళ్లే పనికి స్వస్తి చెప్పి వారికి మైకు ఇచ్చి మాట్లాడించగలిగితే చాలా వరకూ సమస్యలు పరిష్కారమవుతాయని సూచిస్తున్నారు పర్యటనలను సక్సెస్ అవుతున్నాయంటే? జగన్ జిల్లాల పర్యటనలు సక్సెస్ అవుతున్నాయంటే అందుకు నేతలు, కార్యకర్తలు కారణం. ఎందుకంటే ఆంక్షలు పెట్టినా నేతలు, కార్యకర్తలు భయపడకుండా రోడ్డుపైకి వస్తున్నారంటున్నారు. అంత ఉత్సాహంతో పనిచేస్తున్న కార్యకర్తలు, నేతలు ఈసారి ఎన్నికలలో ఇచ్చే హామీలతో పాటు అధికారంలోకి వస్తే ఏం చేయాలన్న దానిపై జగన్ నుంచి క్లారిటీ వస్తే మరింత పార్టీకి హైప్ వస్తుందని చెబుతున్నారు. వాలంటీర్ల వ్యవస్థను జగన్ తీసుకు వచ్చి తప్పు చేశానని ఇంత వరకూ ఆయన అనలేదు.పైగా వాలంటీర్లను తొలగించడం అన్యాయమంటూ జగన్ అధికార టీడీపీ పై విమర్శలు చేస్తుండటంతో మళ్లీ అధికారంలోకి వస్తే వాలంటీర్ల వ్యవస్థను తిరిగి తెస్తారా? అన్న అనుమానం కార్యకర్తల్లో ఉంది.. వాలంటీర్లు తిరిగి వస్తే తాము పార్టీ కోసం కష్టపడినా ప్రయోజనం ఏముంటుందని పలువురు అప్పుడే ప్రశ్నిస్తున్నారు. అలాగే కేవలం సంక్షేమ పథకాలు మాత్రమే కాకుండా ఎమ్మెల్యేలను కూడా ప్రజల్లో భాగస్వామ్యులను చేయగలిగేలా జగన్ పనితీరు ఉండాలని వైసీపీ నేతలు కోరుకుంటున్నారు. తమ చేత పంపిణీ చేయిచండంతో పాటు ప్రజలకు తమను దగ్గరకు చేర్చడం వంటి పనులను చేయగలిగితేనే ఈసారి గెలిచినా తగిన గుర్తింపు ఉంటుందని, లేకపోతే 2019 తర్వాత పరిస్థితి తిరిగి పునరావృతమవుతుందని, ఎన్ని లక్షల కోట్ల రూపాయలు బటన్ నొక్కి పంపిణీ చేసినా చివరకు ఎన్నికల సమయానికి అది ఏమాత్రం పనిచేయదని కూడా చెబుతున్నార. కార్యకర్తలకు ఈసారి తాను అధికారంలోకి వస్తే పెద్దపీట వేస్తానని, ప్రాధాన్యత ఇస్తానని జగన్ పదే పదే పలు సమావేశాల్లో చెబుతున్నారు. అంతవరకూ బాగానే ఉంది. అధికారంలోకి రాగానే తాము ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి కార్యకర్తలకు ఏం చేయగలరన్న దానిపై కూడా క్లారిటీ ఉండాలని క్యాడర్ అభిప్రాయపడుతుంది. ఎమ్మెల్యేలతో పాటు క్యాడర్ ను కూడా సరిగా చూసుకుంటేనే గెలుపు సాధ్యమవుతుందని, ఈ నాలుగేళ్లు కూడా తాను చెప్పిందే విని వెళ్లాలని కాకుండా, వారి నుంచి కూడా ఫీడ్ బ్యాక్ తీసుకుని దాని ప్రకారం ముందుకు వెళితే మంచి ఫలితాలు రాబట్టుకోవచ్చని, ప్రభుత్వంపై ఉన్న అసంతృప్తిని క్యాష్ చేసుకోవచ్చని పలువురు సూచిస్తున్నారు. మరి జగన్ నేతల మాట వింటారా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

# హైదరాబాద్ మహానగరంలో ఏమి జరుగుతోంది..?

మొదటి పేజీ తరువాయి



వేయడం.. ఈ మూడు ప్రక్రియలు ప్రయోగిస్తూ యువత ముందుకు రాకుండా.. ప్రశ్నించకుండా.. పోరాటం చెయ్యకుండా నిలువరిస్తున్నారు.. ఇది వినడానికి కొంత ఆశ్చర్యం కలిగించే విషయం అయినా ఇది వాస్తవం.. ఎవరూ గ్రహించలేని భయంకర నిజం..

ఉద్యోగాలు లేకుండా చేయడం :

యువత తాము చదివిన చదువుకు తగిన వుద్యోగం సంపాదించుకుని వ్యవస్థలోని లోటుపాట్లను అవగాహన చేసుకుని, అవినీతికి తావులేకుండా బాధ్యతలు నిర్వహిస్తే.. తమ ఆటలు సాగవు అని గ్రహించిన రాజకీయ నాయకులు..

:

ఇక చదువుకుంటున్న యువతే కాకుండా.. కాస్తో కూస్తో ఏదోక పని చేసుకుంటున్న యువతను మత్తు వైపు మళ్లేలా చేస్తున్నారు.. దీంతో వాస్తవిక ప్రాపంచాన్ని మరిచిపోయిన యువత కేవలం మత్తులో గడుపుతూ తమ బాధ్యతలను వదిలేస్తున్నారు.. ఒక సందర్భం వరకు ఖరీదైన మాద్యాన్ని తీసుకునే యువత జోబులు ఖాళీ కాగానే చౌకగా దొరికే మత్తు పదార్థాల వైపు చూస్తున్నారు.. ఇందులో ప్రధమంగా గంజాయి సేవనం ఒకటి.. తక్కువ ఖర్చుతో ఎక్కువ మత్తును ఆస్వాదిస్తున్నారు.. కాగా

గంజాయి నగర వ్యాప్తంగా విచ్చలవిడిగా దొరుకుతోంది.. ఎక్కడ పడితే అక్కడ బహిరంగంగానే అమ్ముతున్నారు.. ఎలాంటి భయం లేకుండా సిగరెట్స్ లో గంజాయి పొడి నింపుకుని తాగేస్తున్నారు.. టన్నుల కొద్ది గంజాయి నగరానికి సరఫరా అవుతోంది.. నిఘా సంస్థలు ఎంత ప్రయత్నించినా అరికట్టలేకపోతున్నాయి.. కారణం ఆ నిఘా సంస్థలకు చెందిన అధికారులు, వీరితో పాటు పోలీసులు, ఎక్సయిజ్ శాఖకు చెందిన ఉద్యోగులు కొందరు అవినీతికి దాసోహం అంటుండమే.. లంచాలకు మరిగి గంజాయి సరఫరాను చూసీ చూడనట్లు వదిలేస్తున్నారు.. వీరి వెనుక కొందరు రాజకీయ నాయకులు కూడా ఉన్నట్లు పరిశోధనలో తేలింది.. రాజకీయ నాయకులకు కావాల్సింది ఒక్కటే యువత ఎప్పటికీ మత్తులోనే ఉండి పోవడం.. తమను ప్రశ్నించకుండా ఉండటం.. పోరాటానికి గుడ్ బై చెప్పడం.. ఇప్పుడు అదే జరుగుతోంది.. నిజానికి యాంటీ నార్కోటిక్ లాంటి సంస్థలు గంజాయి సరఫరాను నిరోధించడం పెద్ద కష్టమేమీ కాదు.. కానీ ఆదిశగా అడుగులు పడటం లేదు.. వీరందరి టార్గెట్ కేవలం యువత మాత్రమే.. యువతను నిద్రావస్థలో ఉంచడమే.. ఎన్నో సార్లు చూసాం గంజాయి

పట్టుపడటం, డ్రగ్స్ పట్టు పడటం.. మత్తు పదార్థాలు పట్టు పడటం.. కానీ ఈ



కార్యక్రమాలన్నీ కేవలం కంటి తుడుపుగా మాత్రమే జరుగుతున్నాయి.. ఎలాంటి ఫలితం ఉండటం లేదు.. మేము కూడా





పనిచేస్తున్నాం అని చెప్పుకోవడానికి మాత్రమే పనికివస్తున్నాయి.. నగరంలో పలుచోట్ల పర్యటించినప్పుడు.. పరిశోధనలు చేసినప్పుడు గంజాయి వినియోగం, గంజాయి సరఫరా విచ్చలవిడిగా

జరుగుతున్నట్లు తెలిసింది.. గంజాయి అమ్ముతున్న వాళ్ళను నిలదీస్తే.. బాజాప్తా అమ్ముతాం ఏమి చేసుకుంటారో చేసుకోండి.. మా వెనుక పెద్ద పెద్ద వాళ్ళు ఉన్నారు.. మాకేమీ కాదు.. అని నిర్భీతిగా, నిస్సిగ్గుగా చెబుతుండటం ఎంతో ఆందోళన కలిగించింది..

నిరోధించే మార్గం లేదా..? :

ఖచ్చితంగా నిరోధించవచ్చు.. కానీ ముందుగా యువతలో స్ఫూర్తిని నింపాలి.. వారిని మేలుకొలపాలి.. చైతన్యం నింపాలి.. వారికి వాస్తవాలు తెలియజెప్పాలి.. అలాంటి బృహత్తర ప్రయత్నమే చేస్తోంది "ఫోరమ్ ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ" ..

మా ప్రయత్నం అందరూ భాగస్వాములు కావాలని కోరుతున్నాం.. మత్తుకు బానిసలైపోతున్న యువత హింసాత్మక మార్గంలో నడుస్తోంది.. దేశ భవిష్యత్తుకు మూల స్తంభాలుగా ఉండాల్సిన






యువత నేర ప్రపంచంలోకి నెట్టివేయబడుతున్నారు.. ఈ మత్తు వల్ల మహిళలు అన్యాయానికి గురైపోతున్నారు.. రక్తపాతం నిరంతరంగా ప్రవహిస్తోంది.. మేధస్సు ఎందుకూ పనికిరాని మట్టిగా మారిపోతోంది.. ఇలాగే కొనసాగితే భవిష్యత్తు ఎలా ఉండబోతోందో అని ఆలోచిస్తేనే భయం ఆవహిస్తోంది..

దయచేసి వేము చేస్తున్న పోరాటానికి మీ అందరి మద్దతు ఇవ్వండి.. ఇంట్లో కూర్చుంటున్న మేధావులు మాతో చేతులు కలపండి.. కలిసి పోరాడుదాం.. యువతను మేల్కొల్పుదాం.. అవినీతి రహిత సమాజాన్ని నిర్మిద్దాం..

అధికారం అందుకోగానే యువతను ఉద్యోగాలకు దూరం చేస్తున్నారు.. ఎలాంటి నోటిఫికేషన్లు వేయకుండా ప్రభుత్వ కొలువులు వారికి అందకుండా చేస్తున్నారు.. దాంతో తీరని వ్యథకు లోనైన యువత బ్రతుకు తెరువుకోసం ఎదో ఒక పని చేసుకుంటూ చాలీ చాలని సంపాదనతో పూర్తిగా కడుపుకూడా నింపుకోలేక బ్రతుకునీడుస్తున్నారు.. ఈ క్రమంలో తమలో ఉన్న ప్రశ్నించే తత్వం.. పోరాడే గుణాన్ని పూర్తిగా మర్చిపోతున్నారు.. కాగా ఏ కొంతమందికో కార్పొరేట్ సంస్థల్లో మంచి ఉద్యోగాలు లభించినా అక్కడ వృత్తిలో ఎదురవుతున్న వత్తిడులకు గురౌతూ సమాజాన్ని గురించి ఆలోచించేంత సమయం, ఓర్పు లేకుండా పోతోంది..

యువతను మత్తులో ముంచేయడం





# రైతుల పక్షపాతి అని మరోసారి నిరూపించుకున్న ఎమ్మెల్యే పుట్టా.

బ్రహ్మంగారి మఠం

రైతుల పక్షపాతి అని మరోసారి నిరూపించుకున్న శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ అని మైదుకూరు ప్రాంత రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు లేకపోయినా నిండు కుండలా ఎర్ర చెరువులో నీళ్లు ఉన్నాయంటే దాని కారణం ఆయన అన్నారు.మైదుకూరు ఎర్రచెరువుకు కొనసాగుతున్న నీటి ప్రవాహం ఇప్పటికీ కొనసాగుతుందన్నారు.ముచ్చటగా మూడోసారి ఎర్రచెరువు నింపిన ఘనత ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కె దక్కిందిమునిసిపల్ పరిధిలో త్రాగు నీటి కోసం ఒక్క ట్యాంకర్ అవసరం లేకుండా నీటి సమస్యను తీర్చిన ఘనత కూటమి ప్రభుత్వందే ప్రజల ఆనందం వ్యక్తం చేస్తున్నారు.కేసీ కెనాల్ కు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నీటిని విడుదల చేశారని రైతులు కూడా తమ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.కేసీ రైతులు సైతం ముందుగానే పైరు పెట్టుకునే వెసులుబాటు కల్పించారు అంటున్నారు.వరి నారు పోసుకుని రైతులు నాట్లు ముందుగా వేసుకునే అవకాశం ఉందన్నారు.రైతుల గురించి నిత్యం ఆలోచన చేసే మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అని ఈ ప్రాంత రైతులు పేర్కొంటున్నారు.అలగనూరు సబ్సిడరి రిజర్వాయర్ కు నిధులు మంజూరు చేపించి కేసీ రైతులకు రెండో కారు పంట పెట్టుకునేలా కృషి చేస్తున్న పుట్టా సుధాకర్ యాదవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు.

# ఆగివున్న రైలు బోగిలలో మంటలు ప్రయాణికులు సురక్షితం

తిరుపతి తిరుపతి రైల్వే స్టేషన్ లో ఆగి ఉన్న రైల్వే బోగిలలో అగ్ని ప్రమాదం జరిగింది. ఇషార్ ఎక్స్ ప్రెస్, రాయలసీమ ఎక్స్ ప్రెస్ కు సంబంధించిన రెండు బోగీలలో మంటలు వ్యాపించాయి. ట్రాక్ మార్చుతున్న సమయంలో అగ్నిప్రమాదం జరిగింది. ఫైర్ సిబ్బంది రంగంలోకి దిగి మంటలనపు అదుపు చేసారు. మిగతా బోగిలను వేరు చేసారు. ప్రయాణికులకు ప్రమాదం తప్పింది.

# రాజాసింగ్... లక్ష్మణ... నెక్స్ట్ ఎవరు

హైదరాబాద్, జూలై 14,

బీజేపీ అంటేనే క్రమశిక్షణ గల పార్టీ. అధికారం కోసం, పదవుల కోసం కాకుండా సిద్ధాంతం కోసం పనిచేసే కార్యకర్తలు ఉంటారు. కానీ, మోదీ ప్రధాని అయ్యాక దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి వచ్చింది. ఇందుకోసం బీజేపీ వివిధ పార్టీల్లోని కీలక నాయకులను చేర్చుకుంది. దీంతో పార్టీ సిద్ధాంతం పక్కకుపోయింది. దీంతో పాత కొత్తల కలయిక కొన్ని రాష్ట్రాల్లో పార్టీకి ఇబ్బందిగా మారుతోంది. తెలంగాణలో కూడా అదే పరిస్థితి నెలకొంది. ఇందుకు మొన్న రాజీసింగ్, ఈ రోజు లక్ష్మణ్ చేసిన వ్యాఖ్యలే నిదర్శనం.తెలంగాణలో 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీజేపీ బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ముఖ్యమంత్రిగా చేస్తామని హామీ ఇచ్చింది. ప్రధా మోదీ స్వయంగా ప్రకటించారు. ఈ ప్రకటన రాజకీయ చర్చకు దారితీసింది. ఈ క్రమంలో తాజాగా బీజేపీ నేత కె.లక్ష్మణ్, ఇతర రాష్ట్రాల్లో బీసీలను ముఖ్యమంత్రులుగా నియమించిన చరిత్రను గుర్తు చేస్తూ, ఈ హామీని పునరుద్ఘాటించారు. అదే సమయంలో, ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా, దానిని జాతీయ నాయకత్వం ఆమోదించడం కూడా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.బీజేపీ తెలంగాణలో బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ముఖ్యమంత్రిగా నియమిస్తామని 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రకటించింది. ఈ హామీని పునరుద్ఘాటిస్తూ, బీజేపీ నేత కె.లక్ష్మణ్, ఇతర రాష్ట్రాల్లో బీసీ నేతలను ముఖ్యమంత్రులుగా చేసిన చరిత్రను ఉదాహరణగా చూపారు. ఈ ప్రకటన తెలంగాణలో బీసీ ఓటర్లను ఆకర్షించే లక్ష్యంతో చేసిన రాజకీయ వ్యూహంగా కనిపిస్తుంది, ఎందుకంటే రాష్ట్రంలో బీసీలు జనాభాలో సగానికి పైగా ఉన్నారు. బీసీ ఓటర్లు రాజకీయంగా నిర్ణయాత్మక శక్తిగా ఉన్నారు. బీజేపీ ఈ హామీ ద్వారా బీసీ సమాజాన్ని ఏకతాటిపైకి తెచ్చి, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలతో పోటీ పడేందుకు ప్రయత్నిస్తోంది. అయితే, ఈ హామీ నిజమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుందా లేక ఎన్నికల వ్యూహంగా మాత్రమే పరిమితమవుతుందా అనేది చర్చనీయాంశం.గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను రాష్ట్ర బీజేపీ జాతీయ నాయకత్వానికి పంపింది, దానిని జాతీయ నాయకత్వం ఆమోదించింది. ఈ రాజీనామా బీజేపీలో అంతర్గత ఇబ్బందులను సూచిస్తుంది. రాజాసింగ్ రాజీనామా వెనుక బీసీ నాయకత్వాన్ని ప్రోత్సహించే ఉ



ద్దేశం ఉందా లేక ఇతర రాజకీయ కారణాలు ఉన్నాయా అనేది స్పష్టంగా తెలియలేదు. ఈ రాజీనామా బీసీ సీఎం హామీతో నేరుగా సంబంధం కలిగి ఉందా అనేది ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.కె.లక్ష్మణ్, బీజేపీ ఇతర రాష్ట్రాల్లో బీసీలను ముఖ్యమంత్రులుగా నియమించిన చరిత్రను ఉదహరించారు. ఉదాహరణకు, ఉత్తరప్రదేశ్‌లో కల్యాణ్ సింగ్, బిహార్‌లో నితీష్ కుమార్ (సంబంధిత సమయంలో బీజేపీ మిత్రపక్షం) వంటి బీసీ నేతలు ముఖ్యమంత్రులుగా పనిచేశారు. తెలంగాణలో కూడా బీజేపీ గతంలో బీసీ నేతలైన చలపతిరావు, బండారు దత్తాత్రేయ, బండి సంజయ్‌లను రాష్ట్ర అధ్యక్షులుగా నియమించింది. అయితే బీఆర్ఎస్, కాంగ్రెస్ మాత్రం తాజాగా బీసీకి అధ్యక్ష పగ్గాలు అప్పగించకపోవడాన్ని తప్పు పడుతున్నాయి రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీజేపీ బీసీలపై "మొసలి కన్నీరు" కారుస్తోందని, రాష్ట్ర అధ్యక్ష పదవిని బీసీలకు ఇవ్వలేదని ప్రశ్నించారు.ఇదిలా ఉంటే.. బీజేపీ అధ్యక్ష పగ్గాలు ఆ పార్టీలో అంతర్గత ఒత్తిడికి దారితీసినట్లు తెలుస్తోంది.గతంలో బీసీ నేతలైన ఈటల రాజేందర్, డీకే.అరుణ, ధర్మపురి అర్వింద్ వంటి వారిని ప్రముఖ పదవులకు పరిగణించినప్పటికీ, రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం బీసీ నేతను ఎంపిక చేయకపోవడం విమర్శలకు దారితీసింది. ఈ క్రమంలో బీసీ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా, తాజాగా ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ బీసీ ముఖ్యమంత్రి అంటూ చేసిన వ్యాఖ్యలు అసలు బీజేపీలో ఏం జరుగుతోంది అన్న చర్చకు దారితీశాయి.

# టిడిపి ఎన్నికల హామీ బాబు సుపరిపాలనపై మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మండిపాటు.

మైదుకూరు

తెలుగుదేశం పార్టీ ఎన్నికల హామీ ముఖ్యమంత్రి చంద్రబాబు సుపరిపాలనపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం కమిటీ చైర్మన్ మైదుకూరు మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురాం రెడ్డి మండిపడ్డారు .సోమవారం మైదుకూరు వైసీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురాం రెడ్డి వైసిపి నాయకులు ,కార్యకర్తల విస్తృతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నేను మాట్లాడుతూటిడిపి ఎన్నికల హామీ బాబు సుపరి పాలన పై మాజీ ఎమ్మెల్యే రఘురాం రెడ్డి మండి పడ్డారు.సుపరిపాలన అంటే పరిపాలన బాగా చేయాలి, చెప్పినవి నెరవేర్చాలన్నారు.సుపరిపాలన అంటూ ఇంటింటికి తిరుగుతున్న టిడిపి వారి హామీలను ఎండగడుతూ. .మేము కూడా ప్రతి ఇల్లు తిరిగి టిడిపి మోసాలను ఎండగడతామన్నారు .

ప్రతి సచివాలయ పరిధిలో ఎంతమందికి ఎంత లబ్ధి చేకూరిందిమేము ఫ్లెక్సీలు వేసామని ఆయన తెలిపారు.ఒక గంజికుంట పంచాయతీకి 20 కోట్ల రూపాయల సంక్షేమ పథకాలు అందించాం అన్నారు.భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధిమాపాలనలో ఆంధ్రలో జరిగిందని ఆయన పేర్కొన్నారు.పది లక్షల పక్కా గృహాలు కట్టించమన ,చంద్రబాబు ఒక్క ఇంటి స్థలం ఇచ్చాడా ఆయన ప్రశ్నించారు.జగనన్న కాలనీ, రాజీవ్ కాలనీ ,ఇందిరమ్మ కాలనీ అన్నీ కూడా మావే చంద్రబాబుట హయాంలో ఒక్కటైనా ఇచ్చాడా అని పేర్కొన్నారు.రెండు అర్బన్ పిహెచ్ చీలు కట్టించాం ,పాలిటెక్నిక్ కాలేజీకి స్థలాన్ని మంజూరు చేశాము 32 కోట్ల నిధులు మంజూరు చేసామని తెలిపారు.30 పడకల ఆసుపత్రిని నూరు పడకల ఆసుపత్రిగా చేసామని పేర్కొన్నారు.బాలికల పాఠశాల ఇప్పటివరకు 16 నెలలైన పూర్తి చేయలేదని ఎద్దేవచేశారు.రైతు భరోసా ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా రైతులకు పడలేదన్నారు.కేంద్రంతో కలిపి 20,000 ఇస్తామన్నారు కేంద్రం ఇచ్చింది లేదు చంద్రబాబు ఇచ్చింది లేదని తెలిపారు.చంద్రబాబు ఏ ఒక్కటైనా చేశాడా మేము చేసింది ధైర్యంగా చెప్పుకుంటున్నామన్నారు..రేపటి నుండి మా కార్యకర్త ప్రతి గ్రామము ప్రతి వార్డు తిరిగి కార్యకర్తలకు,ప్రజలకు తెలియజేస్తారన్నారు.

# మాటల మంటలు

హైదరాబాద్, జూలై 14,

రైతులకు ఎవరు ఏం చేశారు చర్చిద్దాం రండి అంటూ ఇటీవల తెలంగా సీఎం రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు, బీజేపీ నేత, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సవాల్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్‌ను స్వీకరించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌కు జూలై 8న రావాలని ప్లేస్, టైం ఫిక్స్ చేశాడు. కానీ ఆరోజు రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. కేటీఆర్ వచ్చి.. సీఎంను నాలుగు మాటలు అని వెళ్లిపోయాడు. ఇక ఇప్పుడు కేసీఆర్ కూతురు, జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్యే కల్వకుంట్ల కవిత రంగంలోకి దిగారు. అన్నతో కాని పని నేను చేస్తా అన్నట్లు ఆమె కూడా సీఎం రేవంత్‌రెడ్డికే సవాల్ విసిరారు.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని బహిరంగ చర్చకు సవాల్ చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీల అమలుపై ప్రశ్నలు సంధించారు. అంతేకాక, ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు. ఈ సందర్భంగా కవిత, పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో మహిళలతో వచ్చి చర్చించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు.కల్వకుంట్ల కవిత, కాంగ్రెస్ ప్రభుత్వం 2023 ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, ముఖ్యంగా మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, ఆసరా పెన్షన్ల రెట్టింపు, ఇతర సంక్షేమ పథకాల అమలు వైఫల్యంపై సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. భద్రాద్రి జిల్లా కొత్తగూడెంలో తెలంగాణ జాగృతి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి డైవర్షన్ రాజకీయాలు చేస్తూ, మాజీ సీఎం కేసీఆర్‌ను అసెంబ్లీకి రమ్మని అనవసరంగా రాగం తీస్తున్నారని విమర్శించారు. మహిళల హక్కుల కోసం పోరాడుతూ, కవిత పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్‌కు మహిళలతో వచ్చి హామీలపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నట్లు సవాల్ విసిరారు.కవిత, భద్రాచలం దేవస్థానం పరిధిలోని ఐదు గ్రామాలు (సుమారు 1,000 ఎకరాల ఆలయ భూములతో సహా) ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన అంశాన్ని లేవనెత్తారు. ఈ గ్రామాలను తిరిగి తెలంగాణకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, ఆమె ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతోపాటు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖలు రాస్తున్నట్లు ప్రకటించారు. ఈ గ్రామాల విలీనం, ఆంధ్రప్రదేశ్ రీఆర్గనైజేషన్ యాక్ట్ 2014లో భాగంగా జరిగినప్పటికీ, తెలంగాణ ప్రజల స్వాభిమానంతో ముడిపడిన అంశంగా కవిత దీనిని హైలైట్ చేశారు. ఈ గ్రామాల విషయంలో కవిత డిమాండ్, తెలంగాణ సెంటిమెంట్‌ను రాజకీయంగా ఉపయోగించే ప్రయత్నంగా కనిపిస్తుంది. రాష్ట్ర విభజన తర్వాత ఆస్తులు, నీటి వనరులు, మరియు ఇతర విషయాలపై తెలంగాణ. ఆంధ్రప్రదేశ్ మధ్య వివాదాలు కొనసాగుతున్నాయి. కవిత ఈ అంశాన్ని లేవనెత్తడం ద్వారా, తెలంగాణ ప్రజల స్వాభిమానాన్ని కాపాడే నాయకురాలిగా తన ఇమేజ్‌ను బలోపేతం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.కవిత సవాల్,ఐదు గ్రామాల డిమాండ్, బీఆర్ఎస్ రాజకీయంగా బలహీనంగా ఉన్న సమయంలో వచ్చాయి. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ చేతిలో ఓటమి తర్వాత, బీఆర్ఎస్ తన రాజకీయ ఉనికిని నిలబెట్టుకోవడానికి కృషి చేస్తోంది. కవిత తెలంగాణ జాగృతి ద్వారా సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలను చురుకుగా నిర్వహిస్తూ, ప్రజల్లో తమ పార్టీ ఇమేజ్‌ను మెరుగుపరచడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ సందర్భంగా, ఆమె రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపిస్తూ, ప్రజల అసంతృప్తిని రాజకీయంగా ఉపయోగించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.రాష్ట్ర విభజన తర్వాత, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య ఆస్తుల విభజన, నీటి వనరులు, ఇతర సమస్యలపై చర్చలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో, కవిత ఐదు గ్రామాల డీమెర్జర్ డిమాండ్, రెండు రాష్ట్రాల మధ్య సమన్వయాన్ని సంక్లిష్టం చేసే అవకాశం ఉంది. సీఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు 2024 జూలై 6న హైదరాబాద్‌లో సమావేశమై, విభజన సమస్యలను పరిష్కరించడానికి రెండు కమిటీలను ఏర్పాటు చేశారు. అయితే, కవిత లేఖ ఈ చర్చలను మరింత సంక్లిష్టం చేయవచ్చు, ఎందుకంటే గ్రామాల డీమెర్జర్ అనేది చట్టపరమైన, రాజకీయంగా సున్నితమైన అంశం.

# కలగా మారుతున్న గిరిజన వర్శిటీ...

అదిలాబాద్, జూలై 14, (న

అడవుల జిల్లా ఆదిలాబాద్ అంటేనే... ఆదివాసీలు. అలాంటి ఆదిలాబాద్‌కు గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేస్తూ గతంలో పాలకులు ప్రకటన సైతం చేశారు. కానీ యూనివర్సిటీ ఏర్పాటు కల నేటికి నెరవేరకపోవడంతో, జిల్లాలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు కల కలగానే మిగిలిపోనుందా అని జిల్లా ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఉన్నత విద్యా సంస్థల స్థాపనకు అనువైన ప్రాంతాల అధ్యయనానికి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నియమించిన ప్రొఫెసర్ల కమిటీ ఆదిలాబాద్ ప్రాంతంలో ఉన్నత విద్య సంస్థల ఏర్పాటుకు అనువైన అవకాశాలు పూర్తి స్థాయిలో ఉన్నాయని దింతో జిల్లాకు గిరిజన యూనివర్సిటీని ప్రకటించిన సంగతి తెలిసిందే. దశాబ్దాలుగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విశ్వవిద్యాలయం ఏర్పాటు కాకపోవడం పాలకుల చిత్తశుద్ధికి అద్దంపడుతుంది. తెలంగాణ రాష్ట్రంలోని పాత 10 జిల్లాల్లో యూని వర్సిటీ లేని ఏకైక జిల్లాగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నిలిచింది.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సహజసిద్ధ ప్రకృతి వనరులకు, అడవులకు, భిన్న సంస్కృతి సంప్రదాయాలకు ప్రసిద్ధి. సింగరేణి బొగ్గు గనులు, సున్నపురాయి, కాగితపు పరిశ్రమ, మాంగనీస్ గను లు విస్తరించాయి. పెన్ గంగా, గోదావరి, ప్రాణహిత, పెద్దవాగు నదులున్నాయి. మూడు కాలాల్లో నమోదయ్యే భిన్నమైన వాతావరణ స్థితిగతులు పరిశోధనలకు నెలవు. దేశంలోనే అత్యంత ప్రాముఖ్యత కల్గిన చదువుల తల్లి సరస్వతి దేవి కొలువైన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విశ్వవిద్యాలయం లేకపోవడంతో ఈ ప్రాంత వాసులు ఉన్నత చదువుల కోసం అష్టకష్టాల నడుమ ఉమ్మడి జిల్లాను దాటి వేరే జిల్లాలకు వెళ్తున్నారు.మరికొంత మంది ఆర్థికభారం, దూరభారం వల్ల మధ్యలోనే చదువులకు స్వస్తి పలుకుతున్నారు. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాలలో అంబేద్కర్ విశ్వవిద్యాల యం అధ్యయన కేంద్రాలు, దూర విద్యాకేంద్రాల ద్వారా పీజీ కోర్సులు అందుబాటులో ఉన్నాయే తప్పితే పూర్తి స్థాయి పీజీ కోర్సుల కళాశాలలు లేకపోవడం ఉన్నత చదువుకు ప్రతికూలంగా మారింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత వాసులకు ఉన్నత చదువులకే కాకుండా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.అత్యంత వెనుకబడిన జిల్లాగా పేరున్న ఉమ్మడి జిల్లాల్లో అటవీ విస్తీర్ణం ఎక్కువగా ఉండడం, సుమారు మూడు లక్షల యాభై వేలకు పైగా గిరిజనులు ఉన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా భౌగోళికంగా మహారాష్ట్ర, ఛత్తీషుగఢ్‌లతో సరిహద్దును పంచుకోవడం, జిల్లా గుండా జాతీయ రహదారి 44 తో పాటు ఇతర రహదారులు వెళ్లడం, దక్షిణ మధ్య రైల్వే లైన్ జిల్లా నుండి వెళ్లడం, యూనివర్సిటీ ఏర్పాటుకు కావాల్సిన భూములు ఉన్నప్పటికీ గిరిజన విశ్వవిద్యాలయం జిల్లాలో ఏర్పాటు చేయించడంలో ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు వైఫల్యం చెందారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. 2008 లో కేంద్రంలో అధికారంలో ఉన్న యూపీఏ ప్రభుత్వం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. అదే సంవత్సరం నవంబర్ 17న జీవో 797 ను విడుదల చేసింది. అప్పట్లో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు 2011 ఆగస్టు 27న జీవో 783 ని జారీ చేసింది. దీంతో జిల్లా, ఐటీడీఏ అధికార యంత్రాంగం ఉట్నూర్ లో యూనివర్సిటీ ఏర్పాటుకు కావాల్సిన భూమిని గుర్తించింది. ఆదిలాబాద్ జిల్లాలో ఏర్పాటు కావాల్సిన యూనివర్సిటీ రాజకీయ పలుకుబడిని ఉపయోగించి ములుగు జిల్లాకు తరలించుకుపోయారు. ఉట్నూర్ లో ఏర్పాటు కావాల్సిన గిరిజన విశ్వవిద్యాలయంను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజా ప్రతినిధుల, రాజకీయ నాయకుల నిర్లక్ష్యం కారణంగానే ములుగు జిల్లాకు తరలిపోయిందని జిల్లా ప్రజలు పేర్కొంటున్నారు. జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటుకై పాలకులపై స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఒత్తిడి చేయలేకపోవడంతోనే జిల్లా నుండి గిరిజన యూ నివర్సిటీ తరలిపోయిందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. గిరిజన యూనివర్సిటీ ఏర్పా టు కోసం ఉద్యమాలు చేసామని ఈ ప్రాంత ఆదివాసీ, గిరిజన సంఘాల నేతలు, విద్యార్థి సంఘాల నేతలు, విద్యావేత్తలు, మేధావులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.శ్యామ్ పిట్రోడా నేతృత్వంలోని నాలెడ్జ్ కమిషన్ సిఫార్సుల మేరకు ప్రతి జిల్లాలో విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేయాలని గతంలో కేంద్రం నిర్ణయించింది. ఇందులో భాగంగానే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్ పట్టణాన్ని ఎంపిక చేశారు. దీనికి కారణం అప్పటికే కాకతీయ యూనివర్సిటీ కి అనుబంధంగా పీజీ కళాశాల భవనం ఉండటం, సుమారు 25 ఎకరాల విస్తీర్ణం కలిగి ఉన్న ఈ భవనంలో వసతులు, సౌకర్యాలకు కొదవలేకపోవడం సమీపంలో మరింత ప్రభుత్వ స్థలం ఉండటం వలన యూనివర్సిటీ ని ఏర్పాటు చేయవచ్చని భావించి మొదటి విడతగా 55 కోట్లు నిధులను కేటాయించారు. అప్పటి ప్రభుత్వ సిఫార్సుతో శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి పేరుతో సరస్వతి విశ్వవిద్యాలయం అని పేరును సైతం ప్రకటించా రు. కానీ ఆ సమయంలో రాష్ట్ర విభజన జరగడంతో యూనివర్సిటీ ఏర్పాటు ప్రతిపాదన అర్ధాంతరంగా నిలిచిపోయింది. సుమారు రెండు దశాబ్దాల పాటు నిర్మల్ కేంద్రంగా నడిచిన కాకతీయ యూనివర్సిటీ అనుబంధ ప్రభుత్వ పీజీ కాలేజీ సైతం ప్రస్తుతం మూతపడింది. దీంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న ఒకే ఒక పీజీ సెంటర్ కూడా మూతపడింది.హైదరాబాద్ జే.ఎన్.టీ.యూకు అనుబంధంగా ఆదిలాబాద్ జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు గత ప్రభుత్వం జీవో నంబర్ 67 ను విడుదల చేసింది. కళాశాల ఏర్పాటు అవుతుందన్న తరుణంలో స్థల సేకరణ జరగక అది మరుగున పడింది. అ తర్వాత శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలు రావడంతో కళాశాల ఏర్పాటు ప్రతిపాదన మరుగునపడిపోయింది.నిర్మల్‌కు చెందిన విద్యావేత్త, సామాజిక కార్యకర్త నంగే శ్రీనివాస్ శ్రీ జ్ఞాన సరస్వతీ విశ్వవిద్యాలయ సాధన సమితిని ఏర్పాటు చేసి గత కొన్నేళ్లుగా సరస్వతీ విశ్వవిద్యాలయం పేరుతో యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన ఇప్పటికే పలుమార్లు ఉన్నత అధికారులను, కేంద్ర, రాష్ట్ర ప్రజా ప్రతినిధులను కలిసి యూనివర్సిటీ ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు. ఇటీవలే ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఓ ప్రముఖ పత్రిక ఆధ్వర్యంలో యూనివర్సిటీ ఏర్పాటు ఆవశ్యకత పై విద్యార్థులు, విద్యావేత్తలు, మేధావులు, విద్యార్థి సంఘాల నేతలు, రాజకీయ పార్టీల నేతలతో చర్చా వేదిక ను నిర్వహించింది. ఈ చర్చా వేదికలో పాల్గొన్న ప్రతి ఒక్కరు ముక్తకంఠంతో యూనివర్సిటీ ఏర్పాటు కావాల్సిందే అని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు గతంలో కేటాయించిన గిరిజన యూనివర్సిటీని ఎట్టి పరిస్థితిలో ఏర్పాటు చేయాలి, దీనికోసం గతంలో ఎన్నో ఉద్యమాలు చేపట్టాం. రానున్న రోజుల్లో సైతం ఉద్యమాలు చేపడతాం. ఇటీవల జరిగిన చర్చా వేదిక అనంతరం విద్యావేత్త, సామాజిక కార్యకర్త బద్దం పురుషోత్తం రెడ్డి సారథ్యంలో యూనివర్సిటీ సాధన జేఏసీ ని ఏర్పాటు చేసింది. వీరు త్వరలోనే తమ భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని పేర్కొన్నారు.

# ఆరాంఘర్ లో ఆర్టీసీ బస్ స్టేషన్...

హైదరాబాద్, జూలై 14,

హైదరాబాద్‌లో రాష్ట్ర, అంతర్రాష్ట్ర బస్సుల కోసం మరో భారీ బస్ టెర్మినల్ అందుబాటులోకి రానుంది. మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, గద్వాల, నాగర్‌కర్నూల్ జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలోని వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగించే అంతర్రాష్ట్ర బస్సుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ ఇంటర్‌స్టేట్ బస్ టెర్మినల్‌కు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ప్రస్తుతం పొరుగు రాష్ట్రాలు, జిల్లాల నుంచి వచ్చే బస్సులు నగరంలో ట్రాఫిక్‌జామ్ సమస్యల కారణంగా ఎంజీబీఎస్‌కు (మహాత్మా గాంధీ బస్ స్టేషన్) ఆలస్యంగా చేరుకుంటున్నాయి. ఈ సమస్యకు పరిష్కారంగా ఆధునిక బస్ టెర్మినల్ ఏర్పాటుకు ఆర్టీసీ అధికారులు ప్రణాళిక రూపొందించారు.జాతీయ రహదారి 44కు పక్కనే ఆరాంఘర్‌లో 7.22 ఎకరాల స్థలాన్ని ఆర్టీసీ గుర్తించింది. ఈ స్థలంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్ (ఐసీఎస్‌డబ్ల్యూ) భవనాలున్నాయి. వాటికి పరిహారంగా రూ. 6 కోట్లు చెల్లించేందుకు ఆర్టీసీ ముందుకు వచ్చింది. ఈ భూమిని ఆర్టీసీ బస్ టెర్మినల్‌కు కేటాయించాలని కోరుతూ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 2025 జనవరి 25న రెవెన్యూశాఖకు లేఖ రాశారు. అయితే ఆరు నెలలు దాటినా ఈ అంశం ఇంకా కొలిక్కిరాలేదు. ఈ భూకేటాయింపు ప్రతిపాదన రంగారెడ్డి కలెక్టరేట్‌లో పెండింగ్‌లో ఉన్నట్లు తెలిసింది. ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చితే నగరంలో ఇంటర్‌స్టేట్ బస్ టెర్మినల్ ఏర్పాటుకు అడుగు పడుతుంది.ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో రెండు ప్రధాన భారీ బస్ టెర్మినల్స్ ఉన్నాయి మహాత్మా గాంధీ బస్ స్టేషన్ హైదరాబాద్‌లోని అతిపెద్ద, ముఖ్యమైన బస్ స్టేషన్లలో ఒకటి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు, అలాగే పొరుగు రాష్ట్రాలకు వెళ్లే బస్సులకు ఇది ప్రధాన కేంద్రం. ప్రతిరోజు లక్షలాది మంది ప్రయాణికులు దీని ద్వారా రాకపోకలు సాగిస్తారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ సమీపంలోని జుబ్లీ బస్ స్టేషన్ ప్రధానంగా ఉత్తర తెలంగాణ జిల్లాలైన కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ తదితర ప్రాంతాలకు వెళ్లే బస్సులకు సేవలందిస్తుంది. కొత్త బస్ టెర్మినల్ అందుబాటులోకి వస్తే దక్షిణ తెలంగాణ జిల్లాల నుండి వచ్చే బస్సులకు, అలాగే ఆంధ్రప్రదేశ్, కర్ణాటకల నుండి వచ్చే బస్సులకు ట్రాఫిక్ రద్దీ తగ్గుతుంది. ఇది ప్రయాణికులకు కూడా సమయం ఆదా అవుతుంది.

========================లీ

# బీడీ కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా 4016 రూ.ల జీవన భృతి ఇవ్వాలని మంత్రి సీతక్కకు వినత వినతిపత్రం

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జులై 14: సోమవారం హైదరాబాదులో ప్రజా భవనంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ మంత్రి వర్యులు,సీతక్క కి తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసినారు. తెలంగాణ రాష్ట్రములోని బీడీ పరిశ్రమలో పనిచేయు బీడీ కార్మికులందరికి, 2014, ఫిబ్రవరి 28, కటాఫ్ తేదిని తొలగించి, ఎలాంటి షరతులు లేకుండా,4016,రూ.ల.జీవన భృతి బీడీ పరిశ్రమలో పనిచేయు, బీడీ కార్మికులకు, ప్యాకర్లకు, బట్టి చటన్, టేకేదార్, ప్రతి ఒక్కరికీ ఇవ్వాలని, తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, రాష్ట్ర అధ్యక్షులు, యస్, సిద్దిరాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు నగరపు యెల్లయ్య,బహుజన యుద్ధ నౌక ఏపూరి సోమన్న సహా కారంతో మంత్రి సీతక్కను కలిసి వినతిపత్రం అందజేసినారు. మంత్రి సీతక్క ఇట్టి సమస్య పై, అనుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెల్లి సమస్య



పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. అనుకూలంగా స్పందించిన మంత్రి కి, మంత్రిని కల్పించిన బహుజన యుద్ధ నౌక సోమన్న కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతిష్ఠాత్మక శ్రీ గురు పురస్కారానికి ఎంపికైన ప్రముఖ సాహితీ వేత్త శ్రీ చౌడూరి నరసింహారావు

## నేడు నరసరావు పేట లో జరిగే విద్వత్ సభలలో చౌడూరి కి శ్రీ గురు పురస్కారం ప్రధానం.

గుంటూరు, భారత శక్తి ప్రతినిధి, జూలై 14:అఖిల భారతీయ బ్రాహ్మణ మహా సంఘం ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జరిగే జాతీయ స్థాయి విద్వత్ సభలలో శ్రీ గురు పురస్కారానికి హైదరాబాద్ (నాగోలు) కు చెందిన ప్రముఖ సాహితీ వేత్త, ఆధ్యాత్మిక వేత్త, "సాహిత్య కళా విభూషణ" స్వర్ణ నంది పురస్కార గ్రహీత శ్రీ చౌడూరి నరసింహ రావు ఎంపికయ్యారు.ఈ విషయాన్ని ఏ. బి. బి. ఎం. ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షుడు డాక్టర్ ఇంద్రగంటి ప్రసాద శర్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ దేవెల్ల వసంత సాయినాథ్ శర్మ, ఏ.పి. టెక్నికల్ హెడ్ డాక్టర్ లంకా ప్రసన్న కుమార్ శర్మ, పురస్కారాల పరిశీలకులు శ్రీ పి. టి. జి. వి. రంగాచార్యులు వాట్సాప్ ద్వారా శ్రీ చౌడూరి నరసింహారావు కు తెలియపరుస్తూ ఈరోజు ఆహ్వానాన్ని పంపించారు.గత నాలుగు దశాబ్దాలుగా శ్రీ చౌడూరి నరసింహారావు సంస్కృత భాష, తెలుగు భాష సాహిత్యాలకు, వాటి అభివృద్ధికి, సంస్కృత భాషా వ్యాప్తికై చేసిన సేవలకు గాను చౌడూరిని ఎంపిక చేశామని పేర్కొంటూ శ్రీ గురు పురస్కారం తో సత్కారం చేయదలచామని ఏ.బి.బి.ఎం. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కమిటీ ప్రకటించింది.

ప్రతిష్ఠాత్మకమైన శ్రీ గురు పురస్కారానికి తనను ఎంపిక చేయడం పట్ల శ్రీ చౌడూరి నరసింహారావు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. పరమోన్నతమైన గురుపూర్ణిమ ఉత్సవం జరుగుతున్న ఈ శుభ సందర్భంలో తాను శ్రీ గురు పురస్కారాన్ని అందుకోవడం తన పూర్వజన్మ సుకృతంగా, ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని చౌడూరి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఇంతటి విశిష్టమైన పురస్కారానికి తనను ఎంపిక చేసిన అఖిల భారతీయ బ్రాహ్మణ మహా సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ అధ్యక్ష కార్యదర్శులకు మరియు సభ్యులకు, పురస్కార పరిశీలకులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు శ్రీ పి టి.జి.వి. రంగాచార్యులు కు చౌడూరి కృతజ్ఞతలు తెలిపారు.

# 42శాతం రిజర్వేషన్లు అమలు అందరి బాధ్యత :డాక్టర్ సంగని మల్లేశ్వర్ , ఫూలే ఆశయ సాధన సమితి (పాస్) అధ్యక్షులు




ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)జులై14:ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్ ఆగదని, ఆర్డినెన్స్ తెచ్చుటకు విపక్షాలు సహకరించాలని ఫూలే ఆశయ సాధన సమితి (పాస్) వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్ అన్నారు. సోమవారం కాకతీయ యూనివర్సిటీ లోని జర్నలిజం విభాగంలో ఫూలే ఆశయ సాధన సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ తాడూరి శాస్త్రి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా సమావేశం జరిగింది.దీనికి పాస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఏడూ దశాబ్దాలుగా బడుగుల వెలుగులకు అడ్డంకి ఉన్న రిజర్వేషన్ల అమలు కోసం నాటి ప్రభుత్వాలు ప్రయత్నం చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు నుండి కూడా కామారెడ్డి డిక్లరేషన్ అమలుకు అనేక చర్యలు తీసుకున్నదని అందులో భాగంగా కులగణన చేసి, శాసనసభ లో తీర్మానం చేసి పంపిస్తే చట్టబద్ధత చేయకుండా బీజేపీ ప్రభుత్వం నానబెట్టి కాంగ్రెస్ పై నెపం నెట్టే ప్రయత్నం చేసిందని దుయ్యబట్టారు. సీఎం రేవంత్ మాట ఇచ్చిన ప్రకారం బీసీలకు నష్టం జరుగద్దని, మంత్రిమండలి ఏర్పాటు చేసి ఆర్డినెన్స్ తెచ్చేందుకు తీర్మానం చేయడం శుభపరిణామమని కొనియాడారు.1993లో విద్య,ఉద్యోగాలలో 69శాతం రిజర్వేషన్లు అమలు చేసినప్పుడు తమిళనాడు ప్రభుత్వం మద్దతుగా నాడు రక్షణగా కేంద్ర ప్రభుత్వం మద్దతుతో తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చి చట్టబద్ధత కల్పించిందని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తొమ్మిదవ షెడ్యూల్ ల్లో చేర్చి చట్టబద్ధత కల్పించి విద్యా,ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలనీ,అప్పుడే మీ విశ్వసనీయతకు డోకా ఉండదని ,ఆలా కాకుండా దొంగ దారుల్లో అడ్డంకులు సృష్టిస్తే వచ్చే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.ఈ సమావేశం రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కి,పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ ,రాష్ట్ర బిసి సంక్షేమ మంత్రి పొన్న ప్రభాకర్ ,తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ తీర్మాణం చేసింది. ఈ కార్యక్రమంలో పాస్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ తాడూరి శాస్త్రి. పాస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య,ఉమ్మడి జిల్లా కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, పాస్ నాయకులు శ్రీరాం వీరయ్య, డాక్టర్ వంగల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టాన్ని వెంటనే అమలు చేసి రైతుల కష్టాలను తీర్చాలి: సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై14:రాష్ట్ర



ప్రభుత్వం రైతుల మేలు కొరకు తీసుకొచ్చిన భూభారతి చట్టాన్ని వెంటనే అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.భూభారతి చట్టాన్ని వెంటనే అమలు చేయాలని కోరుతూ సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం గరిడేపల్లి మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం డిప్యూటీ తహశీల్దార్ కి వినతిపత్రంసమర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి కారణంగా రైతులు చాలా నష్టపోయారని పట్టేదారులు, పట్టేదారులు కాకుండా పోయారని భూమి పైన ఉన్న కూడా పట్టా లేకుండా ఉండాల్సిన పరిస్థితి ఉన్నదనిభూభారతి చట్టం ద్వారా మొత్తం భూములను సర్వే చేసి ఎవరైతే భూమి మీద ఉండి పట్టా లేకుండా వున్నారో వారికి పట్టాలను ఇచ్చి, నకిలీ పట్టాదారులను రికార్డుల నుంచి తొలగించి అసలైన పట్టేదారులకు న్యాయం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అప్పయ్య కడియాల అప్పయ్య,ఎ ఐ టి యు సి జిల్లా నాయకులు త్రిపురం సుధాకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజిరెడ్డి, పోకల ఆంజనేయులు ప్రధాని సైదులు, కుందూరు వెంకటరెడ్డి,గోధుమల ఈశ్వరచారి,దర్శన్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# స్ప్రీ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

విజయవాడ, భారత శక్తి ప్రతినిధి, జూలై 14:ఉత్తరాంధ్ర ప్రాంత యజమానలు స్ప్రీ పథకాన్ని గరిష్ఠంగా సద్వినియోగం చేసుకోవాలి అని %జూ×% కార్పొరేషన్ ఉప ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం డిప్యూటీ డైరెక్టర్ ఇంచార్జి సౌమేంద్ర కుమార్ సాహు గారు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హిమాచల్ ప్రదేశ్, సిమ్లాలో కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రివర్యులు డాక్టర్ మనుక్ మాండవీయ అధ్యక్షతన జరిగిన ఈఎస్ఐ కార్పొరేషన్ 196వ సమావేశంలో స్ప్రీ 2025 (ఉద్యోగులు, యాజమాన్యాల నమోదును ప్రోత్సహించే పథకం)ను కార్మిక రాజ్య బీమా సంస్థ (ఈఎస్ఐసీ) ఆమోదించిందని తెలిపారు. ఈఎస్ఐ చట్టం ప్రకారం సామాజిక భద్రతా కవరేజీని విస్తరించడమే ఈఎస్ఐసీ ఆమోదించిన స్కీమ్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎంప్లాయర్స్ అండ్ ఎంప్లాయిస్ (స్ప్రీ) 2025 లక్ష్యమన్నారు. ఈ పథకం 2025 జులై 1 నుంచి డిసెంబర్ 31 వరకు అమలులో ఉంటుందని తెలిపారు. ఇప్పటి వరకు నమోదు చేసుకోని యాజమాన్యాలు, ఒప్పంద, తాత్కాలికంగా పనిచేస్తున్న వారితో సహా ఉద్యోగులందరూ ఎలాంటి తనిఖీలు లేదా పాత బకాయిలతో సంబంధం లేకుండా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశాన్ని ఈ పథకం కల్పిస్తుంది.స్ప్రీ 2025లో చేపట్టే కార్యక్రమాలు తమ సంస్థలు, ఉద్యోగులను ఈఎస్ఐసీ పోర్టల్, శ్రామ్ సువిధ, ఎంసీఏ పోర్టల్ ద్వారా డిజిటల్ గా నమోదు చేసుకోవచ్చు. యజమాని ప్రకటించిన తేదీ నుంచి రిజిస్ట్రేషన్ చెల్లుబాటును పరిగణనలోకి తీసుకుంటారు. రిజిస్ట్రేషన్ ముందు కాలానికి ఎలాంటి చందా, ప్రయోజనం వర్తించదు. రిజిస్ట్రేషన్ ముందు కాలానికి సంబంధించిన రికార్డుల తనిఖీలు నిర్వహించరు. పాత రికార్డుల గురించి అడగరు. జరిమానాల భయాన్ని తొలగించి, రిజిస్ట్రేషన్ల ప్రక్రియను సులభతరం చేయడం ద్వారా స్వచ్ఛందంగా నమోదు చేసుకొనేలా ఈ పథకం ప్రోత్సహిస్తుంది. స్ప్రీ పథకం ప్రారంభించడానికి ముందు నిర్దిష్ట కాలవ్యవధిలో నమోదు చేసుకోకపోతే.. చట్ట పరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వచ్చేది. లేదా పాత బకాయిలు చెల్లించాల్సి వచ్చేది. ఈ అడ్డంకులను తొలగించి... నమోదు కాని ఇతర సంస్థలు, కార్మికులను సైతం ఈఎస్ఐ పరిధిలోకి తీసుకువచ్చి, సమగ్ర సామాజిక భద్రతను అందించడమే స్ప్రీ 2025 లక్ష్యం. స్ప్రీ 2025 ప్రారంభంతో సమ్మిళితమైన, సామాజిక భద్రతను అందించే పురోగమన సమాజం దిశగా కార్మిక రాజ్య బీమా సంస్థ ముందడుగు వేసింది. రిజిస్ట్రేషన్ ప్రక్రియను సరళతరం చేసి పాత బకాయిల నుంచి మినహాయింపు ఇవ్వడం ద్వారా తమ శ్రామిక శక్తిని క్రమబద్ధీకరించుకొనేలా యాజమాన్యాలను ప్రోత్సహిస్తుంది. అలాగే మరింత మంది కార్మికులను ముఖ్యంగా కాంట్రాక్టు రంగాల్లో పని చేసేవారు ఈఎస్ఐ చట్టం ద్వారా అవసరమైన ఆరోగ్య, సామాజిక ప్రయోజనాలను పొందేలా చేస్తుంది. భారత్ లో సంక్షేమ కేంద్రక కార్మిక వ్యవస్థ దార్శనికతకు అనుగుణంగా దాని పరిధిని బలోపేతం చేసుకోవడానికి, సార్వత్రిక సామాజిక భద్రత అనే లక్ష్యాన్ని నెరవేర్చడానికి ఈఎస్ఐసీ కట్టుబడి ఉందన్నారు. దీన్ని ఉత్తరాంధ్ర వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలి:డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు

## రాజకీయాలకతీతంగా పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

## 6,632 కోట్లు ఖర్చు చేసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం





ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), జూలై 14:మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు సోమవారం చింతకానిలో పర్యటించి రాష్ట్ర సెర్ప్ సిఈఓ డి. దివ్య, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి మధిర నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద భీమా చెక్కులు, చింతకాని మండలానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజల అవసరాలు తీర్చడం కోసం ప్రభుత్వం రెండు కీలక నిర్ణయాలు తీసుకుందని, ఇండ్లు లేని నిరుపేదలు ఉండటానికి వీలు లేదని, ప్రభుత్వ సహకారంతో ప్రతి పేదవాడికి ఇండ్లు ఉండాలని ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం చేపట్టిందని అన్నారు. గత పాలకుల హయాంలో ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు నిర్వహించిన పాదయాత్రలో ఇండ్లులేక భయాందోళనలతో గడిపిన ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మొదటి దశలో 4 లక్షల 50 వేల ఇండ్లు 22 వేల 500 కోట్లతో మంజూరు చేశామని, ప్రతి ఇంటికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. ప్రతి వారం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు నిధులు విడుదల చేస్తుందని ఎక్కడా కూడా నిధుల సమస్య లేదని అన్నారు. గ్రామ పెద్దలను పిలిచి వారి సమక్షంలో పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభం కావాలని అన్నారు. రాజకీయాలకతీతంగా పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యాన్ని రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. సంక్షేమ హాస్టళ్లలో చదివే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిలను పెంచామని, 104 చోట్ల యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ఏర్పాటుకు మంజూరు చేసుకున్నామని, మహిళల కోసం 6 వేల 632 కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళినా ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని అన్నారు.గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డీ లేని రుణాలను ప్రజా ప్రభుత్వం పునరుద్ధరించామని అన్నారు. కోటీ మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఉద్దేశ్యంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు.

మొదటి సంవత్సరం 21 వేల 632 కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని, 5 సంవత్సరాల్లో లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని అన్నారు. జూలై 12 నుంచి జూలై 21 వరకు వడ్డీ లేని రుణాల చెక్కులను మహిళలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ లను ఏర్పాటు చేసి కరెంట్ వ్యాపారం నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని, మధిర నియోజకవర్గంలో 4 ఎకరాల విస్తీర్ణంలో 2 మెగా వాట్ల ప్లాంట్ ఉత్పత్తి ఒప్పందం చేశామని అన్నారు.సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు కోసం రైతులు భూమి ఇవ్వడానికి ముందుకు వస్తే ప్రతి సంవత్సరం 35 వేల రూపాయలు లీజు ఇస్తామని చెప్పారు. ఆర్టిసి సంస్థకు అద్దె బస్సులు మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రతి వ్యాపారంలో మహిళలను భాగస్వామ్యం చేసేలా పరిశ్రమ పార్కులో మహిళా సంఘాలకు భాగస్వామ్యం కల్పిస్తున్నామని, అదే విధంగా ఎం.ఎస్.ఎం. ఈ పార్కులు ప్రత్యేకంగా మహిళల కోసం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు 2 లక్షల రూపాయల లోన్ బీమా, 10 లక్షల రూపాయల ప్రమాద బీమా కార్యక్రమం చేపట్టిందని అన్నారు. పాఠశాల ఏకరూప దుస్తులు మహిళా సంఘాల ద్వారా కుట్టించి సరఫరా చేస్తున్నామని, మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ ప్రతి మండలంలో అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. బహుళ సార్థక ప్రాజెక్టుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. 20 వేల కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బీ రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపట్టామని అన్నారు. వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికంగా ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సెర్ప్ సిఈఓ డి. దివ్య మాట్లాడుతూ అందుకున్న విజయం అందరికి పంచుద్దాం అనే నినాదంతో మహిళా సంఘాలలో నూతన సభ్యులను చేర్చాలని, 60 సంవత్సరాలు దాటిన వారు ప్రత్యేక సంఘం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. దివ్యాంగ సంఘం ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మహిళా సంఘాలకు అందించిన రుణాలు 99 శాతం తిరిగి చెల్లిస్తున్నారని అన్నారు. గత ఏడాది కంటే 2024-25 సంవత్సరంలో 6 వేల కోట్లు అధికంగా రుణాలు తీసుకున్నా రని అన్నారు. ప్రతి గ్రూప్ కు 5 లక్షల వరకు వడ్డీ ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుందని అన్నారు. ప్రతి నెలా మహిళా సంఘాల సభ్యులు సమావేశం నిర్వహించాలని అన్నారు. ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు ఆరోగ్యంగా మహిళలు బలోపేతం కావాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులు, సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఏకరూప దుస్తులు కుట్టడం, ఆర్టిసికు అద్దె బస్సులు, ఇసుక రీచ్ ల నిర్వహణ, షీ రాక్స్ సెంటర్, స్త్రీ టీ స్టాల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలను మహిళా సంఘాల ద్వారా నిర్వహిస్తున్నామని అన్నారు. మధిర నియోజకవర్గంలో 4 వేల 800 పైగా ఉన్న మహిళా సంఘాలకు 9 కోట్ల 80 లక్షల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. చింతకాని మండలంలో ఎంపికైన 539 ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు నేడు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వెంటనే గ్రౌండింగ్ చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన నుంచి గృహ ప్రవేశం వరకు ప్రభుత్వ యంత్రాంగం నుంచి పూర్తి సహకారం అందుతుందని, ఇసుక కూడా ఉచితంగా కేటాయిస్తామని అన్నారు.

కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ వడ్డీలేని రుణాల కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలో మరోసారి డిప్యూటీ సీఎం ప్రవేశపెట్టారని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉండాలని లక్ష్యంతో డిప్యూటీ సీఎం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు. అనంతరం మధిర నియోజకవర్గంలోని 4590 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 5 కోట్ల 93 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేయగా,అందులో చింతకాని మండలం 964 మంది సభ్యులకు ఒక కోటి 22 లక్షలు, బోనకల్ మండలం 853 మంది సభ్యులకు 95 లక్షలు, ముదిగొండ మండలం 1088 మంది సభ్యులకు ఒక కోటి 42 లక్షలు, ఎర్రుపాలెం మండలం 918 మంది సభ్యులకు ఒక కోటి 33 లక్షలు, మధిర మండలం 767అని సభ్యులకు ఒక కోటి రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను అందుకున్నారు.మధిర నియోజకవర్గానికి చెందిన 40 మంది స్వయం సహాయక సభ్యులకు చెందిన లోన్ భీమా 36 లక్షల 21 వేల వంద రూపాయల చెక్కును, బోనకల్ మండలం లబ్ధిదారునికి 10 లక్షల ప్రమాద భీమా చెక్కులను, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, చింతకాని మండల ఎంపీడీఓ సి.హెచ్. శ్రీనివాస్ రావు, సంబంధిత అధికారులు, మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వ పాలన: మంత్రి పొంగులేటి





ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), జూలై 14: పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన సాగిస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.తిరుమలాయపాలెం మండలంలో సోమవారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.అజ్మీర తండా గ్రామంలో రూ. 2 కోట్ల 50 లక్షలతో అజ్మీర తండా నుండి రాకాసి తండా రోడ్డు హై లెవెల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు మరమ్మత్తు పనులకు, హైదర్ సాయి పేట గ్రామంలో హైదర్ సాయి పేట నుండి సీరోలు (ఆకేరు) వరకు ఒక కోటి 65 లక్షలతో, హైదర్ సాయి పేట నుండి చిలక్కోయలపాడు వరకు రూ. 90 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ జల్లేపల్లి గ్రామంలో జల్లేపల్లి నుండి దేవుని గుట్ట వరకు రూ. 4 కోట్ల 18 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. ఈ గ్రామంలో రూ. 83 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు వేసుకున్నామని, రూ. 6 లక్షల రూపాయలతో త్రాగు నీటి ఏర్పాట్లు చేశామని అన్నారు.గత ఏడాది వరదల కారణంగా కొట్టుకొని పోయిన గోపాలపురం జల్లెపల్లి రోడ్డు బ్రిడ్జిను రూ. 33 కోట్ల రూపాయలతో, పాతర్లపాడు క్రాస్ రోడ్డు నుంచి రావి చెట్టు తండా రోడ్డు రూ. 20 కోట్లతో, పాతర్లపాడు క్రాస్ రోడ్డు నుంచి జల్లెడుపల్లి రోడ్డు రూ.27కోట్లతో చేసుకుంటున్నామని అన్నారు.పేద ప్రజల పిల్లలు చదువుకునేందుకు మంచి వసతులు కల్పించాలని సుబ్లేడు గ్రామంలో రూ. 2 కోట్ల 70 లక్షలతో నిర్మించనున్న ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ నిర్మాణ పనులకు, సుబ్లేడు గ్రామంలో ఒక కోటి 30 లక్షలతో నిర్మించనున్న పాలేరు-మరిపెడ రోడ్డులోని సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశామని అన్నారు. సుబ్లేడు గ్రామంలో కోటి రూపాయలతో సిమెంట్ రోడ్లు వేసుకున్నామని అన్నారు.పాలేరు మరిపెడ రోడ్డు రూ. 16 కోట్లతో మంజూరు చేశామని, త్వరలో వీటి పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. సుబ్లేడు గ్రామంలో దాదాపు రూ. 35 కోట్ల రూపాయలతో గ్రామ అభివృద్ధికి చర్యలు చేపట్టామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, రూ. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్య శ్రీ పరిమితి రూ. 10 లక్షలకు పెంపు, నేటి నుంచి రూ. 3 లక్షల 55 వేల నూతన రేషన్ కార్డులను జారీ చేస్తున్నామని అన్నారు.రూ. 22 వేల 500 కోట్లతో ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కల కోసం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడతలో మంజూరు చేసిందని అన్నారు. ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లు అందుతుందని అన్నారు. గత ప్రభుత్వం ఆర్థికంగా దెబ్బతీసినప్పటికి, రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం రూ. 12 వేల రూపాయలకు పెంచి 9 రోజులలో రూ. 9 వేల కోట్లను జమ చేశామని, రైతులకు రూ. 21 వేల కోట్ల రుణ మాఫీచేశామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు రూ. 500 రూపాయల బోనస్ అందించిందని మంత్రి తెలిపారు.పేద ప్రజలు చదువుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లలో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జీలు పెంపు చేశామని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రూ. 200 కోట్ల నిధులు ఖర్చు చేస్తూ యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి, ఆర్ అండ్ బి ఇఇ పవార్, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ హరీష్ కుమార్, విద్యా శాఖ ఇ ఇ విన్సెన్ట్, తిరుమలాయపాలెం మండల తహసీల్దార్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ నదీ నీటిని సమృద్ధిగా వినియోగానికి చర్యలు: డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క

- ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేసిన డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు, మంత్రి పొంగులేటి లు







ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), జూలై 14:కృష్ణా నది నీటిని తెలంగాణ రాష్ట్రం సమృద్ధిగా వినియోగించేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.డిప్యూటీ సి.ఎం., రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి లు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి, కూసుమంచి మండలంలో సోమవారం పర్యటించి, పాలేరు వద్ద పాలేరు రిజర్వాయర్ నుండి నాగార్జున సాగర్ లెఫ్ట్ లాల్ బహదూర్ కెనాల్ ద్వారా ఆయకట్టుకు ఖరీఫ్ సాగుకు సాగు నీటిని విడుదల చేసారు.ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ నాగార్జున సాగర్ జోన్ 2, పాలేరు రిజర్వాయర్ ఆయకట్టుకు సాగునీరు నేడు విడుదల చేస్తున్నామని అన్నారు. వ్యవసాయ రంగం, విద్యుత్, బహుళ సార్థక ప్రాజెక్టులకు మన ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. గతంలో బీఆర్ఎస్ హయంలో చేసిన అసంబద్ధ చర్యల కారణంగా మనకు నష్టం వాటిల్లిందని, కృష్ణ, గోదావరి నదులలో మన వాటా సాధన, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కోసం చర్యలు తీసుకుంటామని అన్నారు.శ్రీశైలం ప్రాజెక్టు వద్ద రాయలసీమ నిర్మాణం వల్ల నాగార్జున సాగర్ ప్రాజెక్టు జోన్ 1, 2 ప్రాంతాలు ఇబ్బందులకు గురి అవుతాయని పదే పదే అప్పటిలో చెప్పినప్పటికి గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని, ఏపి ప్రభుత్వం శ్రీశైలం నుంచి రోజుకు 11 టిఎంసీల నీరు తరలించేందుకు నిలువ ప్రాజెక్టుల నిర్మాణానికి గత ప్రభుత్వం సహకరించిందని డిప్యూటీ సీఎం ఆరోపించారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వ తప్పిదాలను సరి చేస్తూ ముందుకు పోతున్నామని అన్నారు. కృష్ణ నది పై పెండింగ్ ఉన్న కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా,కోయిల్ సాగర్, పాలమూరు రంగారెడ్డి ఎస్.ఎల్.బీ.సీ. వంటి ప్రాజెక్టులను పూర్తి చేయడంతో పాటు నూతనంగా నారాయణపేట కొడంగల్ ప్రాజెక్టు ప్రభుత్వం నిర్మిస్తుందని, కృష్ణా నదిలో వీలైనంత మేరకు నీటి వినియోగానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గత ఏడాది వచ్చిన భారీ వరదల కారణంగా పాలేరు లోని నాగార్జునసాగర్ ఎడమ ప్రధాన కాలువ అండర్ టన్నెల్ (యూ.టి) ప్రమాదానికి గురైందని, దీనిని 14 కోట్ల 20 లక్షల రూపాయలతో యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు పూర్తి చేసి పునరుద్ధరణ చేశామని అన్నారు. రైతులకు సాగునీరు అందించడంతో పాటు రైతులకు 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయల పెట్టుబడి అందించామని, 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రుణ మాఫీ, 29 లక్షల వ్యవసాయ పంప్ సెట్లకు 18 నెలల కాలంలో 17 వేల 500 కోట్ల విద్యుత్ సబ్సిడీ, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ , రైతు బీమా వంటి అనేక కార్యక్రమాలను తమ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.రైతు సంక్షేమ కార్యక్రమాల అమలు ద్వారా రాష్ట్రంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరిగిందని, మన రాష్ట్రం అన్నపూర్ణగా, విత్తన భా%శీ%డాగారంగా తయారు చేయడం జరిగిందని, 65 శాతం ఆధారపడిన వ్యవసాయ రంగ అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు.కార్యక్రమంలో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పాలేరు రిజర్వాయర్ కింద ఉన్న 2 లక్షల 53 వేల ఎకరాల నాగార్జున సాగర్ ఆయకట్టుకు నీరు విడుదల చేశామని అన్నారు. గత ఏడాది సెప్టెంబర్ మొదటి వారంలో కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం జిల్లాలో అనేక ప్రాంతాలు ముంపుకు గురయ్యాయని, నాగార్జునసాగర్ ప్రధాన కాలువ, అనేక యూ.టి. లు కొట్టుకు పోయాయని, వాటిని యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చేశామని తెలిపారు.ప్రస్తుతం 400 క్యూసెక్కుల నీరు విడుదల చేశామని, క్రమ పద్ధతిలో 5 రోజులలో పూర్తి సామర్థ్యంతో నీటి విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. భగవంతుని ఆశీర్వాదంతో కృష్ణ బేసిన్ లో కర్ణాటక, మహారాష్ట్రలలో కురుస్తున్న కుంభవృష్టి వర్షాలతో ముందుగా శ్రీశైలం నాగార్జున సాగర్ రిజర్వాయర్లలో 15 రోజులు ముందుగానే వరద ప్రవాహాలు వచ్చాయని తెలిపారు. రైతును రాజు చేసేందుకు ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా రైతులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. ఒకే విడతలో రైతు రుణమాఫీ పూర్తి చేసామని, గత ప్రభుత్వం 10 వేల రూపాయల పెట్టుబడి సహాయం అందిస్తే ప్రజా ప్రభుత్వం ఆ సహాయాన్ని 12 వేల రూపాయలకు పెంచి 9 రోజులలో 9 వేల కోట్ల విడుదల చేసిందని అన్నారు. వరి పంటను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తూ సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాళ్ కు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, వివిధ శాఖల అధికారులు,

# పోలీసుల పహారాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన :మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై14:సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను దృష్టిలో పెట్టుకుని ఆదివారం సాయంత్రం నుండే హుజూర్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులను మాజీ ప్రజా ప్రతినిధులను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామిక చర్యని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి అభివర్ణించారు. పోలీసులు బైండోవర్ చేసిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబి తో కలిసి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ సోమవారం సీఎం రేవంత్ రెడ్డి తుంగతుర్తి మీటింగ్ ఉంటే 24 గంటల కంటే ముందు నుండే అక్రమ అరెస్టులు చేయడమేంటంటూ ప్రభుత్వ వైఖరి పై మండిపడ్డారు. ముఖ్యమంత్రి మీటింగ్ ను ఎక్కడ అడ్డుకుంటామని బిఆర్ఎస్ పార్టీ ప్రకటించినప్పటి కూడా నియోజకవర్గం లోని ఏడు మండలాలు రెండు మున్సిపాలిటీల వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపరమైన వైఫల్యాలతో ప్రభుత్వంలో భయం మొదలైంది అని చెప్పడానికి నిదర్శనం అన్నారు. పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న బిఆర్ఎస్ నాయకత్వానికి గులాబీ సైనికులకు ఉద్యమాలు పోరాటాలు అరెస్టులు జైళ్లు కొత్త ఏమి కాదని వీటికి భయపడి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన దొంగ హామీల అమలుపై ప్రజల పక్షాన చేసే పోరాటం ఆపుతాం అనుకోవటం ప్రభుత్వ అవివేకానికి నిదర్శనం అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వారిచ్చిన దొంగ హామీలతో భంగపడ్డ నిరుద్యోగులు యువకులు విద్యార్థులు ఉద్యోగులు మహిళలు ఆటో కార్మికులు రైతులే నిలదీస్తారని అన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం అంటే వ్యక్తికి రాజ్యాంగం ప్రసాదించిన బావ ప్రకటన స్వేచ్ఛను హరించి వేయడమేనా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు ముందస్తు అరెస్టులతో కాంగ్రెస్ పార్టీలో భయం మొదలైంది అన్న విషయం అందరికీ అర్థం అయిపోయిందని అన్నారు. ఇందిరమ్మ పాలన అంటే అక్రమ అరెస్టులేనని మరోసారి నిరూపించారని ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు.అరెస్ట్ అయిన వారిలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు షేక్ అలీ, మల్లెపల్లి నరసింహారావు, సైదులు, దుగ్గి నరసింహారావు తదితరులు ఉన్నారు.

# పరిశుభ్రతపై రాజీ పడకూడదు: డీఈ సత్యరావు



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై 14:వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే పరిశుభ్రతపై రాజీపడకూడదని సూర్యాపేట మున్సిపల్ డీఈ సత్యరావు సూచించారు.మున్సిపల్ కమీషనర్ సిహెచ్ హన్మంతరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 37వ వార్డులో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఇళ్ల చుట్టుపక్కల నిలిచిన నీటిని తొలగించడం,దోమల వృద్ధిని అడ్డుకోవడం ద్వారా జలవ్యాధులను నివారించవచ్చని తెలిపారు. తడి, పొడి, హానికర చెత్తను వేరు చేయడం ప్రతి పౌరుడి బాధ్యతని పేర్కొన్నారు. మున్సిపల్ వాహనాలు తరచుగా తిరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తమ చెత్తను బాధ్యతగా ఇవ్వాలన్నారు. వీధుల్లో సంచరించే మూక కుక్కలకు వ్యతిరేకంగా మున్సిపాలిటీ చర్యలు తీసుకుంటుందని,పెంపుడు జంతువులకు టీకాలు వేయించడం తప్పనిసరని సూచించారు.అలాగే,శిధిల భవనాల్లో నివసించరాదని,భద్రత కోణంలో ఆస్తుల యజమానులు, నివాసితులు ముందస్తుగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది , మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# దశాబ్దకాలం తర్వాత పేదల కల నెరవేరింది: డిసిసి స్పోక్స్ పర్సన్ ముసినిపల్లి కుమార్ గౌడ్



ములుగు జిల్లా ప్రతినిధి, జులై 14(భారత శక్తి): ములుగు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి ముసినిపల్లి కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ దాదాపు పది సంవత్సరాలు బిఆర్ఎస్ కర్కశ పాలన నుండి ఇప్పుడిప్పుడే మన రాష్ట్ర ప్రజలు విముక్తి పొందుతున్నారని 10 సంవత్సరాల నుండి ఒక్కటంటే ఒక్కటి కూడా కొత్త రేషన్ కార్డు ఇవ్వలేని దౌర్భాగ్య పాలన అందించిన బిఆర్ఎస్ ప్రభుత్వం నుండి విడుదల పొందినందుకు నేడు ప్రజలందరూ పండుగ చేసుకుంటున్నారని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులను ఇవ్వడానికి సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నూతన రేషన్ కార్డులను రేపు లబ్ధిదారులకు అందజేయనున్నారని తెలిపారు.మొదటి విడతగా దాదాపు 2 లక్షల 40 వేల పైచిలుకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నారని అన్నారు.పదేళ్ల క్రితం ఎన్ ఎఫ్ ఎస్ సి ఏ 55 లక్షల కార్డులు మంజూరు చేసింది అప్పటినుండి ఇప్పటివరకు గత ప్రభుత్వం ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు అన్నారు.ఆ తర్వాత మళ్లీ ఇదే మొదటిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను ఇవ్వనున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర బడుగు బలహీన పేద వర్గాల ప్రజలు అందరు కూడా హర్షం వ్యక్తం చేస్తూ ఇందుకు కృషిచేసిన మంత్రి ధనసరి అనసూయ సీతక్కకి, మిగతా మంత్రిమండలి సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

# పార్థివ దేహానికి నివాళులు అర్పించిన బడే నాగజ్యోతి





ములుగు జిల్లా ప్రతినిధి, జులై 14(భారత శక్తి): కల్వల పోశయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి. ములుగుమండలంలోని అబ్బాపూర్ గ్రామానికి చెందిన కల్వల పోశయ్య ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. మరణ వార్త తెలియగానే బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి సోమవారం అబ్బాపూర్ గ్రామానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

అనంతరం మృతిని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు రాసమల సురేందర్ వేములపల్లి బిక్షపతి, గండికుమార్, ఆకుతోట చంద్రమౌళి, ఉయ్యాల భద్రయ్య, మాజీ ఎంపిటిసి ఆరెందుల కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉయ్యాల రాజయ్య, కలువల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి దీన్దయాల్ అజీవిక యోజన ద్వారా యువతకు ఉపాధి కల్పించాలి: పి . ప్రావీణ్య, జిల్లా కలెక్టర్

## -వన మహోత్సవం శాఖల వారి టార్గెట్ పూర్తి చేయాలి.

## -ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

## -మండల ప్రత్యేక అధికారులు వారంలో ఒకరోజు వసతి గృహాలు తనిఖీ చేయాలి






సంగారెడ్డి, జూలై 14 (భారత శక్తి ): కేంద్ర ప్రభుత్వం ,పట్టణ ప్రాంత నిరుద్యోగ యువత ఉపాధి కోసం ప్రారంభించిన దీన్ దయాల్ ఆజీవిక యోజన ద్వారా యువతకు విస్తృత స్థాయిలో ఉ పాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలనిజిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం ముగిసిన తర్వాత జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య , అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. యువత స్వయం ఉపాధి కోసం ఉద్దేశించిన ప్రధానమంత్రి దీన్ దయాల్ అజీవిక యోజన కార్యక్రమం పై సంగారెడ్డి మున్సిపాలిటీలో యువతకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఈ పథకం ద్వారా మున్సిపాలిటీలో పనిచేసే కార్మికులు డొమెస్టిక్ వర్కర్లు వేస్టు మేనేజ్మెంట్ వర్కర్లకు భారత ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ పథకం ప్రారంభించింది అన్నారు.సంగారెడ్డి మున్సిపాలిటీలో మెప్మా మున్సిపల్ అధికారులు సంయుక్తంగా స్వయం సహాయక సంఘాల సభ్యులతో సమన్వయం చేసి పట్టణంలోని రవాణా కార్మికులు, నిర్మాణ కార్మికులు ,గృహ కార్మికులు, వ్యర్థ పదార్థాల నిర్వాహకులు, సంరక్షణ కార్మికులకు ఈ పథకం ద్వారా బ్యాంకుకు సంబంధించిన రుణాలు సకాలంలో అందించాలన్నారు.టార్గెట్ ను చేరుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ పేదలకు ప్రభుత్వ సామాజిక భద్రత పథకాలతో కలిపి ఈ పథకం విజయవంతం కోసం కృషి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇల్లు 50% కన్నా తక్కువ ప్రారంభమైన మండలాల ప్రత్యేక అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టి లబ్ధిదారులను గుర్తించి వెంటనే గ్రౌండింగ్ పనులు ప్రారంభమయ్యేలా చర్యలుతీసుకోవాలన్నారు.జిల్లాలో వనమోత్సవంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంప్రారంభమైందన్నారు.మొక్కలు నాటడానికి ఫిట్టింగ్ అండ్ ప్లాంటేషన్ సంబంధించి వివరాలను వెంటనే ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని సూచించారు. జిల్లాలోని వివిధ శాఖల వారీగా నిర్దేశించిన టార్గెట్ ను సకాలంలో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని, నాటిన ప్రతి మొక్క సంరక్షణ కోసం చేపట్టాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు మండలాల వారీగా మండల సమాఖ్య సమీక్ష నిర్వహించి వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు విధిగా వసతి గృహాలను తనిఖీ చేయాలని సేఫ్టీకి సంబంధించి ఆహార నాణ్యతకు సంబంధించి విధిగా పర్యవేక్షణ చేయాలన్నారు. వారంలో ఒకరోజు ప్రత్యేక అధికారులు కచ్చితంగా వసతి గృహాలను తనిఖీ చేయాలన్నారు. అటవీశాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు శాఖల వారీగా వన మహోత్సవం సిద్ధం చేయాలన్నారు. ఈనెల 14 నుండి 18 వరకు అన్ని మండలాలలో స్వయం సహాయక సంఘాల గ్రూప్ మహిళలతో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కోసం గ్రామీణాభివృద్ధి సంస్థ పంచాయతీరాజ్ అధికారులు కృషి చేయాలన్నారు. బేస్మెంట్ స్థాయిలో ఉన్న ఇండ్లకు అందించిన లక్ష రూపాయల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ఇటీవల తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి కొల్లూరు టు బిహెచ్కె గృహాలు పరిశీలించడం జరిగిందన్నారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ లో వార్డు ఆఫీసర్లతో గృహజ్యోతి దరఖాస్తు కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అర్హులను గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు చేరే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , మాధురి ,డిఆర్ఓ పద్మజరాణి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రంక్ లైన్ పనులపై సమీక్ష నిర్వహించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం, భారత శక్తి ప్రతినిధి, జూలై 14:మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ముఖ్యంగా ట్రంక్ లైన్ పనులపై లిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారులి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశం ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “ప్రస్తుతం మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులన్నింటిపై ప్రత్యేక దృష్టి సారించాం. ప్రస్తుతం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో 30 చోట్ల అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ముఖ్యంగా ట్రంక్ లైన్ పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి,’’ అని అధికారులను ఆదేశించారు.బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి హయాంలో మంజూరైన నిధులతో ఆరు చోట్ల ట్రంక్ లైన్ పనులు సాగుతున్నాయని, వీటి కోసం రూ. 5611 కోట్లు నిధులు ఖర్చవుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, జల్పల్లి మున్సిపాలిటీ ప్రాంతాల్లో ట్రంక్ లైన్ పనుల పురోగతిపై సమీక్షించి, అధికారులు సమగ్ర నివేదిక ఇవ్వాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో ఎస్ఎన్డిపి నాలా డీఈ అనురాధ, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డి ఈ వేణుగోపాల్, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డి ఈ వెంకన్న, వర్క్ ఇన్స్పెక్టర్లు, మరియు మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి ఆర్డీఓగా బాధ్యతలు స్వీకరించిన పార్థసింహ రెడ్డి

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జులై 14: నూతనంగా ఎల్లారెడ్డి ఆర్డీఓగా పార్థసింహ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ను మర్యాదపూర్వకంగా పూల మొక్కను ఇచ్చి కలిసినారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంపై ఫోకస్ పెట్టాలని వాటితోపాటు ఇతరత్రా రెవెన్యూ, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు సక్రమంగా చేయాలని సూచించారు.



# బద్వేల్ లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి గొట్టిపాటి, రితేష్ రెడ్డి



బద్వేల్, భారత శక్తి ప్రతినిధి, జూలై 14:ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పథకాలను అమలు చేస్తోంది,ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రతీ హామీని రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది అని దేశంలో ఎక్కడా లేని విధంగా పింఛన్ల కోసం ప్రభుత్వం రూ. 33 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం, అలాగే తల్లికి వందనం పథకం కింద ఒక్క రోజే రూ. 10 వేల కోట్లు తల్లుల ఖాతాల్లో జమ చేశాం.ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు పథకాన్ని అమలుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది అని అన్నారు,త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు రూ. 20 వేలు అందిస్తాం %వవ% కార్యక్రమము లో గ్రామ పజలు టిడిపి నాయకులు పాలు ఊరు పాల్గోన్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలపై 22న మంగళవారం చలో బద్వేల్

## -పంచాయతీ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా కనీస వేతనం 18 వేలు ఇవ్వాలి: ఏఐటీయూసీ



పోరుమామిల్ల, భారత శక్తి ప్రతినిధి, జూలై 14: పోరుమామిళ్ల పంచాయతీని శుభ్ర పరచడంలో పెద్ద కొడుకుల ముందుండి పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వడంలో అధికారులు విఫలమయ్యారని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్ అన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు పాత పద్ధతి ద్వారా టెండర్ల ద్వారా కొనసాగించి నెల నెల వేతనాలు ఇవ్వాలని పంచాయతీ కార్మికుల మండల సమావేశం నాగేష్ అధ్యక్షతన జరిగినది అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న తీరుకు నిరసనగా బద్వేల్ లో ఈ నెల 22న సిపిఐ 25వ జిల్లా మహాసభల్లో నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న తీర్పు ప్రజలకు తెలియజేసి, కార్మిక వ్యతిరేక విధానాలను నాశనం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన సమర శంఖారావం పూరించే విధంగా బద్వేల్ మహాసభలు జరగబోతున్నాయి,

ఈ సభల్లో కార్మికుల నిర్దేశించి పోరుమామిళ్ళగ్రామ పంచాయతీ లలో పనిచేస్తున్న కార్మికులు గత 30 సంవత్సరాల పైబడి కార్మికులుగా ఆన్ లైన్ టెండర్ల ద్వారా కార్మికులను పంచాయతీలో నియా మకం చేసుకుని కొనసాగిస్తున్నార న్నారు. కానీ ఉద్యోగ భద్రత,లేకుండా,సంవ త్సరాల తరబడి కార్మికులు పనిచేసి న,చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్న, రాజకీయ నాయకుల వేధింపులు భరిస్తూ, దుమ్ము ,ధూళి వలన అనారోగ్య సమస్యలు తెచ్చుకొని రకరకాల అంటూ వ్యాధులతో అల్లాడుతున్నారన్నారు.పంచాయతీ కార్మికులకు,వేతనాలు పెంచకపోవడం, పియాఫ్, ఈయున్ సౌకర్యంలేక పోవడం,కార్మికులకు సంవత్సరానికి నాలుగు బట్టలు,గ్లౌజులు,సబ్బులు, శానిటేషన్ ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని,లేని పక్షంలో మా సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు రిలే దీక్షలు చేపడతామన్నారు.పెండింగ్లో వేతనాలు అందించక కూర గాయలు నిత్యవసర వస్తువులు చివరకు పాలప్యాకెట్ ఇచ్చేవారు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నామన్నారు. కార్మికులకు ప్రతినెల వేతనం అందించాలని, పిఎఫ్ ఎస్ఐ సౌకర్యం కల్పించి, సీనియార్టీ ప్రకారం నాలుగో తరగతి ఉద్యోగులుగా తీసుకోవాలని, వయసు రీత్యా రిటైర్డ్ బెనిఫిట్స్ కింద రెండు లక్షలు ప్రతి కార్మిక అందించాలని, సమావేశం నిర్వహించుకుని అనంతరం పంచాయతీ కార్యదర్శి ఓబులేష్ గారికి వినతిపత్రం అందించి మా సమస్యల పరిష్కారం కోసం ఉ న్నతాధికారతో చర్చించి మా శ్రమ తగ్గిన వేతనం ఇవ్వాలని వాడుకోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షకార్యదర్శులు నఫా,పిరయ్య కేశవ,,పంచాయతీ కార్మికులనాగేష్, బాలయ్య నాగరాజు, ప్రసాదు, శ్రీరాములు, ఓబుల మ్మ, నరేంద్ర, ఆంతోని, చిన్నయ్య, చిన్నక్క, మధు, దానం తదితర కార్మికులు పాల్గొన్నారు.



# ప్రజావాణి ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలని

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జులై 14: ప్రజావాణి ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ఐడిఓసి లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు విక్టర్, చందర్ నాయక్ లతో కలిసి ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి 95 అర్జీలు వచ్చినాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, ప్రజావాణి ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి శనివారంలోగా దరఖాస్తులను పరిష్కరించాలి, అర్జి దారులకు న్యాయం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐదుగురు మావోయిస్టులు లొంగుబాటు

ములుగు జిల్లా ప్రతినిధి, జులై 14 (భారత శక్తి): ప్రభుత్వ నిషేధిత సిపిఐ మావోయిస్టులు ఐదుగురు ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఎదుట లొంగిపోయారు. పోలీసులు, సిఆర్పిఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం సంయుక్తంగాచేపట్టిన “పోరు కన్నా ఊరు మిన్న %-% మన ఊరికి తిరిగి రండి” అనే అవగాహన కార్యక్రమం ఫలితంగా, అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ కల్పిస్తున్న పునరావాస సదుపాయాల గురించి తెలుసుకొని, నక్సలిజాన్ని విడిచిపెట్టి ప్రశాంతమైన జీవితం గడపాలనే ఉద్దేశ్యంతో నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన వివిధ హోదాలలో పనిచేస్తున్న






ఐదుగురు సభ్యులు (ఇందులో ఇద్దరు మహిళలు) లొంగిపోయినట్లు ములుగు జిల్లా ఎస్పీ శబరిష్.పి. జిల్లా కేంద్రంలోని పోలీస్ శాఖ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వెల్లడించారు. లొంగిపోయిన వారి వివరాలు శ్యామల రాజేష్ అలియాస్ అయిత, కద్తిల్దుమ ఉకే జోగి, బొడిసేభీమా, ముచాకి జోగీ ఒకరు ఏసిఎం హోదాలో, నలుగురు పార్టీ సభ్యులుగా ఉన్నారు.ఈ సంవత్సరం జనవరి 2025 నుండి ఇప్పటివరకు, ములుగు జిల్లాలో మొత్తం 73 మంది మావోయిస్టు పార్టీకి చెందిన వివిధ హోదాల్లోని సభ్యులు జనజీవన స్రవంతిలో కలిశారు. వీరిలో డి వి సి ఎం లు%-% 03, ఏ సి ఎం లు %-% 10, పి ఎం లు %-% 22, మిలీషియా సభ్యులు %-% 29, ఆర్ పి సి సభ్యులు %-% 01, డీకే ఎమ్మెస్ లు, /కె ఏ ఎం ఎస్ లు/ %-% 02, సిఎన్ ఎం సభ్యులు %-% 6 గురు ఉ న్నారు. వీరందరికీ పునరావాస పథకానికి అనుగుణంగా తగిన సదుపాయాలు ప్రభుత్వం ద్వారా అందించబడుతున్నాయి.మావోయిస్టు పార్టీ రోజు రోజుకూ క్షీణిస్తున్న పరిస్థితిని చూస్తూ, క్రింది స్థాయి క్యాడర్లు పై స్థాయి నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూ, రహస్య ఉద్యమ జీవితాన్ని వదిలి తాము కూడా కుటుంబాల వెంట శాంతియుత జీవితాన్ని గడపాలని భావిస్తున్నారు. ఇదే కారణంగా ఇప్పటివరకు ములుగు జిల్లాలోనే 73 మంది సాయుధ మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులు జనజీవన స్రవంతిలో కలిశారు.అడవుల్లో ఉన్న ఆదివాసీ గ్రామాల ప్రజలు మావోయిస్టులకు సహకరించడం మానేయడంతో, ఆహార పదార్థాలు కూడా అందక, క్యాడర్ల ఆరోగ్యం క్షీణించిందని తెలుస్తోంది. ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి నడవడానికి కూడా శక్తి లేనంతగా శారీరక పరిస్థితి దిగజారినట్టు తెలుస్తుంది. వీరిలో 90% పైగా క్యాడర్లు నిరుపేద ఆదివాసీలు. తమ కుటుంబాల అభివృద్ధి కోసం మావోయిస్టు పార్టీని వీడి, ప్రజాస్వామ్య ప్రభుత్వాల మార్గంలో అభివృద్ధికి భాగస్వాములవుతున్నారు. ఇది నిజంగా శు భపరిణామం.మావోయిస్టు పార్టీలో ఇంకా ఉ న్న సభ్యులకు విజ్ఞప్తి %-% మీరు కూడా “పోరు కన్నా ఊరు మిన్న %-% మన ఊరికి తిరిగి రండి” అనే నినాదాన్ని నమ్మి జనజీవన స్రవంతిలో కలవండి. ఇప్పటివరకు లొంగుబాటు చేసిన 73 మంది సాయుధ సభ్యులకు లక్షల రూపాయల నగదు రివార్డులు, తక్షణ సహాయం, పునరావాస సదుపాయాలు అందించబడ్డాయి.తెలంగాణ ప్రభుత్వం ఆదివాసీల అభివృద్ధి పట్ల బలమైన నిబద్ధతను ఉన్నది. పోలీసు శాఖ కూడా తన వంతు బాధ్యతగా కృషి చేస్తున్నది. కర్రెగుట్టల అటవీ ప్రాంతాల్లోని ఆదివాసీలు తమ సంపదను స్వేచ్ఛగా ఉపయోగించుకునేలా పోలీసు శాఖ, కేంద్ర బలగాలు అవసరమైన పోలీసు క్యాంపులు ఏర్పాటు చేయనున్నాయి.ఆదివాసీ ప్రజలకు విజ్ఞప్తి %-% మీరు నమ్మకంతో కానీ, భయంతో కానీ మావోయిస్టులకు సహకరిస్తే, మీ ప్రాంతాలు అభివృద్ధి చెందవు. అభివృద్ధి కేవలం ప్రజాస్వామ్య ప్రభుత్వాల ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. ప్రజల శాంతియుత జీవనం, అభివృద్ధి %-% మా పోలీసు శాఖ ధ్యేయం.ఈరోజు లొంగిపోయిన 05 మంది మావోయిస్టు సభ్యులకు తక్షణంగా ప్రతి ఒక్కరికి రూ.25,000 చొప్పున మొత్తం రూ.1,25,000/- ఇవ్వబడింది. తదుపరి వారి హోదాల ఆధారంగా మిగిలిన మొత్తం రూ.6,75,000/-ను ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు అందిన అనంతరం వారి ఖాతాల్లో చెక్కుల రూపంలో జమచేయబడుతుందని ఎస్పీ తెలిపారు.

## తల్లికి వందనం డబ్బులు తిరిగి ఇచ్చేసిన ఓ మహిళ

పేదరికం కారణంగా ఏ విద్యార్థి చదు వుకు దూరం కాకూడదనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం తల్లి వందనం పథకాన్ని అమలు చేస్తోంది. మరింత ఉన్నతంగా ఆలోచించిన ఓ మాతృమూర్తి ఆ డబ్బుల్ని బిడ్డ చదువుతున్న పాఠశాల బాగుకే విని యోగించాలని తిరిగి ఇచ్చేశారు. ఈ ఆదర్శ ఘటన గార మండలం కళింగ పట్నం – మత్స్యలేశం ప్రభుత్వ ప్రాథమి కోన్నత పాఠశాలలో జరిగింది. గ్రామానికి చెందిన ఓ మహిళ తన కుమారుడు స్థానిక పాఠశాలలో రెండో తరగతి చదువుతున్నాడు. ఆమెకు తల్లి వందనం పథకం కింద ప్రభుత్వం రూ.13 వేలు ఇచ్చింది. ఆ మొత్తానికి మరో రూ.2 వేలు కలిపి మొత్తం రూ.15 వేలు పాఠశాల అభివృద్ధికి వినియోగించాలని తిరిగి ఇచ్చేశారు. 'ప్రభుత్వం మా అబ్బాయి చదువుకునేందుకు అన్ని సౌకర్యాలు సమ కూరుస్తోంది. ఏకరూప దుస్తులు, బూట్లు ఇచ్చింది. మధ్యాహ్నం భోజనం పెడుతు న్నారు. అవి చాలు. ఈ డబ్బులు అవ సరం లేదు. పాఠశాల అభివృద్ధికి వాటిని వినియోగించండి' అని ఈ నెల 10న పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం అనంతరం ప్రధానోపాధ్యాయుడు సుధీరకు అందజే శారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ విషయం సామాజిక మాధ్యమాల్లో చక్కెర్లు కొడుతోంది.

## హాస్టల్‌లో ఉండటం ఇష్టం లేక విద్యార్థిని ఆత్మహత్య

: యాదాద్రి భువనగిరి

చౌటుప్పల్‌లోని బీసీ బాలికల గురుకుల హాస్టల్‌లో ఐదో తరగతి విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. మహబూబ్‌నగర్‌కు చెందిన బాలికను ఆదివారమే తలిదండ్రులు హాస్టల్‌లో చేర్పించారు. హాస్టల్‌లో ఉండటం బాలికకు ఇష్టంలేకున్నా బలవంతంగా జాయిన్ చేయించడంతో నాలుగో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మంచిర్యాల: మద్యం మత్తులో యువకుడు ఆత్మహత్య

మంచిర్యాల

: మద్యం మత్తులో యువకుడు ఆత్మహత్యకోటపల్లి మండల కేంద్రానికి చెందిన బొమ్మన సంపత్ (30) అనే వ్యక్తి మద్యం మత్తులో పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై రాజేందర్ సోమవారం తెలిపారు. ఈనెల 11న రాత్రి తాగిన మైకంలో పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు గమనించి చెన్నూరు ఆసుపత్రికి అనంతరం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై పేర్కొన్నారు. మృతుడికి భార్య స్వప్న, సోదరుడు రాజేందర్ ఉన్నారు

## పెద్దపల్లి జిల్లా ఓదెలలో వైభవంగా ముగిసిన మల్లిఖార్జునస్వామి బ్రహ్మోత్సవాలు....

భారీగా హాజరైన భక్తులు

పెద్దపల్లి ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కొలువైన ఓదెల లో బ్రహ్మోత్సవాలు కన్నుల పండువలా జరిగాయి.

ఉగాది పర్వదినాన ప్రారంభమైన మల్లిఖార్జున స్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా రాత్రి పెద్దపట్నం , తెల్లవారుజామున అగ్నిగుండ ప్రవేశం నిర్వహించారు ఆలయ అధికారులు. భారీగా భక్తులు తరలివచ్చారు. పట్నం వేసి బోనాలతో నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు భక్తులు. శివనామస్మరణతో మల్లికార్జునస్వామి ఆలయం మారుమ్రోగింది. అగ్నిగుండంలో నిప్పులపై నడిచి భక్తి భావాన్ని చాటుకున్నారు. అగ్నిగుండంలో నడిస్తే చేసిన పాపాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా పలు రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు.

## ఇసుక లారీలో మంటలు ధ్వంసమయిన లారీ తప్పిన ప్రాణనష్టం

కొండపాక కరీంనగర్ జిల్లా వీణవంక మండలం లో అర్ధరాత్రి అగ్ని ప్రమాదం జరిగింది.మండలం లోని కొండపాక ఇసుక క్వారీ వద్ద ఇసుక లోడ్ కోసం వేచి ఉన్న లారీలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. అక్కడే ఉన్న లారి డ్రైవర్ మంటలను గమనించి స్థానికులకు సమాచారం ఇవ్వడం తో స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు.దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పారు.అప్పటికే లారి ముందు భాగం పూర్తిగా దగ్ధమైంది.ప్రమాద సమయం లో లారీలో ఎవరు లేకపోవడం తో ప్రాణపాయం తప్పింది.

## రంగదాముని‌పల్లి లో కరెంట్ కష్టాలు

జగిత్యాల గొల్లపల్లి మండలం రంగదామునిపల్లి లో కరెంట్ కష్టాలకు అంతులేకుండాపోయింది. వున్న విద్యుత్ ట్రాన్ఫార్మర్ పది రోజుల క్రితం కాలిపోయింది. ట్రాన్స్ కో అధికారులు పట్టించుకోకపోవడంతలో రైతు ఇబ్బందులు పడుతున్నారు. అటు వానలు కురవక,0 ఇటు కరెంటు లేక వరినారు ఎండిపోతోంది.

# త్వరలో పదవుల పండుగ...

గుంటూరు, జూలై 14,

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రేపు లేదా ఎల్లుండి పార్టీ నేతలకు గుడ్ న్యూస్ చెప్పే అవకాశముంది. ఈ నెల 15వ తేదీ ఉదయం చంద్రబాబు ఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. ఈలోపు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని చంద్రబాబు నిర్ణయించారు. ఇప్పటికే పలు మార్లు నామినేటెడ్ పోస్టులను ప్రకటించిన చంద్రబాబు మరోసారి నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయడానికి సిద్ధమవుతున్నారు. రేపు సాయంత్రం నామినేటెడ్ పోస్టుల భర్తీపై ప్రకటన వెలువడే అవకాశముంది. ఇందుకోసం పార్టీ నేతలు కూడా కసరత్తులు చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు ఇప్పటికే ఈ నెల 15వ తేదీలోగా నామినేటెడ్ పోస్టులకు సంబంధించిన జాబితాను పంపాలని ఎమ్మెల్యేలను ఆదేశించారు. ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా... కేవలం నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు పంపిన జాబితా మాత్రమే కాకుండా ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా కార్యకర్తల అభిప్రాయాన్ని కూడా సేకరించి నామినేటెడ్ పదవులను భర్తీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడంతో నామినేటెడ పోస్టులు కూడా మూడు పార్టీలకు పంచేందుకు చంద్రబాబు జాబితాను ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలిసింది. టీడీపీకి ఇందులో ఎక్కువగా పోస్టులు దక్కనుండగా, ఆ తర్వాత జనసేన పార్టీకి, అనంతరం బీజేపీకి కూడా కొన్ని స్థానాలను కేటాయించనున్నారు. ఇప్పటికే జనసేన, బీజేపీల నుంచి కూడా నామినేటెడ పోస్టుల కోసం జాబితాను అడగ్గా వారు కొన్ని పేర్లను ఇచ్చినట్లు సమాచారం. గత ఎన్నికల్లో పదవులు దక్కని వారితో పాటు, పార్టీ విజయం కోసం పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నారని చెబుతున్నారు. అయితే ఇప్పటికే ఎమ్మెల్యేల నుంచి వచ్చి పేర్లను టీడీపీ మంగళగిరి కేంద్ర కార్యాలయంలో జాబితాను వడపోసి చంద్రబాబుకు అందచేసినట్లు సమాచారం. చంద్రబాబు వడపోత పట్టిన తర్వాత రేపు సాయంత్రం లేదా పదిహేనో తేదీ ఉదయం నామినేటెడ్ పోస్టులను ప్రకటించే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. చంద్రబాబు ఢిల్లీకి బయలుదేరి వెళ్లే ముందు ఈజాబితాను ప్రకటిస్తారని తెలిసింది. అందుకోసమే ఆయన ముఖ్యమైన నేతల పేర్లు మిస్ కాకుండా పార్టీ విజయం కోసం కష్టపడిన వారందరికీ పదవులు ఇవ్వనున్నారుప్రధానంగా రాష్ట్రంలో ఉన్న 2028 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు, 491 సొసైటీలకు ఛైర్మన్ లతో పాటు 900 దేవాలయాలకు ఛైర్మన్లతో పాటు పాలకవర్గాన్ని కూడా నియమించాలి. మార్కెట్ కమిటీలను కూడా నియమించాల్సి ఉంది. అయితే అన్నింటినీ భర్తీ చేస్తారా? లేక వీటిలోకొన్నింటిని మాత్రమే భర్తీ చేసి మరికొన్నింటిని హోల్డ్ లో పెడతారా? అన్నది మా?రం తెలియరాలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తుండటంతో నామినేటెడ్ పోస్టులన్నీ భర్తీ చేసి నేతలకు పదవులు ఇవ్వాలన్న ఆలోచనలో చంద్రబాబు ఉన్నారు. దీంతో రేపో, మాపో టీడీపీ నేతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు తీపికబురు అందించే అవకాశాలున్నాయి.

# సీనియర్లకు మళ్లీ ఆశలు

కాకినాడ, జూలై 14

డీపీ అతిపెద్ద రీజనల్ పార్టీ. పైగా బలహీనవర్గాలకు పెద్దపీట అనే నినాదంతో వచ్చిన ఆ పార్టీ..ఎందరో సామాన్యులను నాయకులుగా తయారు చేసింది. అలా నాలుగున్నర దశాబ్ధాల టీడీపీ పార్టీలో..సీనియర్ మోస్ట్ లీడర్లు చాలా మందే ఉన్నారు. ఐదారుసార్లు మంత్రులుగా పనిచేసిన వారు..ఆరేడు సార్లు గెలిచిన వాళ్లు..సామాజిక వర్గాల వారీగా, ప్రాంతాల వారీగా సైకిల్ పార్టీకి బలమైన అనుభవమున్న నేతలు ఉన్నారు.అయితే గత ఎన్నికలకు ముందు పార్టీలో యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలని..రాబోయే 40ఏళ్లు పార్టీ స్ట్రాంగ్‌గా నిలబడేలా నాయకత్వాన్ని పటిష్టం చేసుకోవాలనే ఆలోచనతో..చాలామంది జూనియర్లకు ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చారు సీఎం చంద్రబాబు. ఫస్ట్ టైమ్ గెలిచిన ఎమ్మెల్యేలను కూడా మంత్రివర్గంలోకి తీసుకున్నారు. ఇప్పుడున్న క్యాబినెట్‌లో 18మంది కొత్త ముఖాలే. అయితే ఈ మధ్య మంత్రుల పనితీరుపై చాలా సీరియస్‌గా ఉన్నారు చంద్రబాబు.పనితీరు బాలేదని ముఖం మీదే చెప్పయడమే కాదు..మంత్రివర్గంలో మార్పులు, చేర్పులకు రెడీ అవుతున్నారన్న టాక్ వినిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే శ్రావణమాసం రాగానే..క్యాబినెట్‌లో ఇప్పటికే ఖాళీగా ఉన్న ఓ పోస్టను భర్తీ చేయడంతో పాటు..నలుగురు, ఐదుగుర్ని తొలగించి వారి స్థానంలో కొత్తవాళ్లను తీసుకుంటారన్న ప్రచారం బయలుదేరింది.పనితీరు బాలేని జూనియర్లను క్యాబినెట్ నుంచి తప్పిస్తారన్న ఊహాగానాలతో..సీనియర్లలో ఆశలు చిగురిస్తున్నాయట. ఉత్తరాంధ్ర టు రాయలసీమ వరకు టీడీపీలో చాలా మంది సీనియర్లు మంత్రి పదవి మీద ఆశలు పెట్టుకున్నారట. అయితే 2024లో బెర్త్ దొరకక కాస్త మౌనంగానే ఉంటూ వస్తున్నారు. జిల్లాలను శాసించే సీనియర్ లీడర్లు కాస్త..సొంత నియోజకవర్గాలకే పరిమితం అవుతూ వస్తున్నారు. అంతేకాదు వైసీపీపై విమర్శల విషయంలో కూడా మంత్రులదే బాధ్యత అన్నట్లుగానే వ్యవహరిస్తున్నారట.అయితే సీనియర్ల లీడర్లతో అధినాయకత్వం బాగానే ఉంటోంది. మంత్రివర్గంలోకి తీసుకోకపోయినా..పెద్ద పెద్ద పోస్టులు ఇవ్వకపోయినా..పార్టీ కోసమే కొత్త నీరు అన్నట్లుగానే చెబుతూ వస్తోంది. ప్రభుత్వంలో పెద్దగా అనుభవం కలిగినవారు లేకపోవడంతో ధాటిగా విపక్షాల విమర్శలను తిప్పికొట్టలేకపోతున్నారట. ఇప్పుడున్న మంత్రివర్గంలో ఇద్దరు సీనియర్ లీడర్లు రామానాయుడు, పయ్యావుల కేశవ్ పనితీరు మీద మాత్రమే సీఎం సంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఈసారి విస్తరణలో మళ్లీ సీనియర్లనే తీసుకుంటారని..తమకు అవకాశం దక్కబోతుందని హోప్స్ పెట్టుకుంటున్నారట సీనియర్ టీడీపీ లీడర్లుసబ్జెక్ట్‌పై పట్టుండేవారు. విపక్షం నుంచి ఒక విమర్శ రాగానే అన్ని లెక్కలతో సహా ఇచ్చిపడేసేవాళ్లు. రాజకీయంగా దూకుడుగా ఉండేవారు అవసరమని భావిస్తున్నారట. ఇవన్నీ క్వాలిటీస్ ఉండాలంటే సీనియర్లుగా తమకే అవకాశం ఉంటుందనేది నేతల అంచనాలున్నాయట. ఈ క్రమంలోనే మంత్రివర్గంలో మార్పులు జరిగితే కనుక కచ్చితంగా సీనియర్లకు ధాటిగా మాట్లాడేవారికి కచ్చితంగా చోటు దక్కుతుందని ప్రచారం సాగుతోంది. దాంతో సీనియర్ లీడర్లలో ఫుల్ హుషార్ కనిపిస్తోందట.తమకు అమాత్య కిరీటలు దక్కే రోజు దగ్గరలోనే ఉందని ఊహల్లో తేలియాడుతున్నారట. మళ్లీ అధికారం చేపట్టాలంటే ప్రయోగాలను పక్కన పెట్టి..వైసీపీని కట్టడి చేసేందుకు సీనియర్లను రంగంలోకి దింపే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. అదే జరిగితే కొత్తగా పాత ముఖాలను క్యాబినెట్‌లో చూసే రోజులు దగ్గరలోనే ఉండబోతున్నాయ్. అమాత్య పదవి దక్కే సీనియర్ లీడర్లు ఎవరో చూడాలి మరి.

# కళింగ వివాదం...

శ్రీకాకుళం, జూలై 14,

బరిలో నిలిచిన తొలిసారి ఎమ్మెల్యే.. ఆపై మంత్రి.. మరి ఆ నేత ఎలా ఉండాలి? ఎలా నిలదొక్కుకోవాలి? అరుదైన అవకాశాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలి?.. కానీ సదరు నేత తనకంటూ ఒక సొంత టీం ను ఏర్పాటు చేసుకోవాలని భావించారు. తన గెలుపు కోసం కృషి చేసిన సీనియర్లను పక్కనపెట్టి జూనియర్లకు అవకాశం ఇచ్చారు. ఒక ప్రైవేటు సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అయినా సరే ఓటమి ఎదురయింది. ఇప్పుడు అదే ఓటమి నుంచి అతనిపై తిరుగుబాటు ప్రారంభం అయ్యింది. ఎట్టి పరిస్థితుల్లో ఆ నేతను తప్పించాల్సిందేనన్న డిమాండ్ తెరపైకి వచ్చింది. పతాక స్థాయికి చేరుతోంది. ఇంతకీ ఎవరు ఆ నేత? ఏంటా కథ అంటే?.. శ్రీకాకుళం జిల్లాకు( చెందిన మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుపై సొంత పార్టీ నేతలే తిరుగుబాటు చేయడం హాట్ టాపిక్ అవుతోంది.శ్రీకాకుళం జిల్లా రాజకీయాల్లో పలాస నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం. 2009లో ఆవిర్భవించింది ఈ నియోజకవర్గం. ఇప్పటివరకు నాలుగు ఎన్నికలు జరిగాయి. రెండుసార్లు గౌతు కుటుంబీకులే ప్రాతినిధ్యం వహించారు. 2009 వరకు సోంపేట నియోజకవర్గం గా ఉండగా.. పునర్విభజనతో పలాస నియోజకవర్గంగా అవతరించింది. అయితే సోంపేట నియోజకవర్గంలో వరుసగా దశాబ్దాల కాలం గౌతు కుటుంబం హవా నడుస్తూ వచ్చింది. సర్దార్ గౌతు లచ్చన్న కుమారుడు శివాజీ సుదీర్ఘకాలం ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చారు. కానీ 2009లో పలాసలో గౌతు శివాజీ హవాకు బ్రేక్ పడింది. మత్స్యకార వర్గానికి చెందిన జుత్తు జగన్నాయకులు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు.2014లో మాత్రం తిరిగి శివాజీ విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో తాను తప్పుకొని కుమార్తె శిరీష కు అవకాశం ఇచ్చారు. కానీ ఆమె ఓటమి చవి చూశారు. వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన యువ నేత డాక్టర్ సీదిరి అప్పలరాజు అనూహ్య విజయాన్ని సొంతం చేసుకున్నారు.2018లో సుదీర్ఘకాలం పాదయాత్ర చేశారు వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి. ఆ సమయంలో అధినేత దృష్టిలో పడ్డారు ఈ యువ డాక్టర్ అప్పలరాజు. మత్స్యకార వర్గానికి చెందిన అప్పలరాజు అయితే గౌతు కుటుంబ హవాకు చెక్ చెప్పవచ్చని పలాస నియోజకవర్గంలోని వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు అధినేత దృష్టికి తీసుకెళ్లారు. దీంతో జగన్మోహన్ రెడ్డి అప్పలరాజును సాదరంగా ఆహ్వానించారు. పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు కట్టబెట్టారు. ఎమ్మెల్యే టికెట్ కూడా ఇచ్చారు. మత్స్యకార వర్గానికి చెందిన మోపిదేవి వెంకటరమణ ఏపీ క్యాబినెట్లో కొనసాగుతుండగా ఆయనకు రాజ్యసభకు పంపించారు జగన్మోహన్ రెడ్డి. అదే సామాజిక వర్గానికి చెందిన అప్పలరాజు దూకుడును గుర్తించిన జగన్ క్యాబినెట్ లోకి తీసుకున్నారు. అంతవరకు కథ బాగానే నడిచింది. కానీ అక్కడి నుంచే అప్పలరాజు ఆలోచనలు మారాయి.పలాస నియోజకవర్గంలో తన గెలుపునకు, తన ఉన్నతికి సహకరించిన సీనియర్లను పక్కన పెట్టారు అప్పలరాజు. యువ నేతలతో సొంత టీం ఏర్పాటు చేసుకున్నారు. సోషల్ మీడియా సైన్యాన్ని నమ్ముకున్నారు. ఒంటెద్దు పోకడలతో చాలామంది సీనియర్లను దూరం చేసుకున్నారు. అప్పట్లోనే సీనియర్లు తిరుగుబాటు చేసి అప్పలరాజు అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించారు. కానీ జగన్మోహన్ రెడ్డి మాత్రం అప్పలరాజు పై నమ్మకం పెట్టుకుని టికెట్ ఇచ్చారు. తీవ్ర వ్యతిరేకతతో 42 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు అప్పలరాజు. అందుకే ఇప్పుడు సామాజిక స్లోగన్ తో ముందుకు వస్తున్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోని సీనియర్లు. 2029 లో పలాస నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టికెట్ ను కళింగ సామాజిక వర్గానికి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. పలాస కాశీబుగ్గ మున్సిపల్ ఛైర్మన్ బల్ల గిరిబాబు నేతృత్వంలో మూడు మండలాల సీనియర్ నేతలు తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. సొంతంగా వారే వైయస్సార్ కాంగ్రెస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అప్పలరాజును ఎట్టి పరిస్థితుల్లో తప్పించాల్సిందేనని తేల్చి చెబుతున్నారు. చూడాలి అధినేత జగన్మోహన్ రెడ్డి ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో..!

## తీన్మార్ మల్లన్నపై కేసు నమోదు చేసిన రాచకొండ పోలీసులు

### తీన్మార్ మల్లన్న కార్యాలయంపై జాగృతి కార్యకర్తలు దాడి, ఫర్నీచర్ ధ్వంసం

### గాలిలోకి కాల్పులు జరిపిన తీన్నార్ మల్లన్న గన్ మెన్ ఇరువర్గాల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

ఎమ్మెల్సీ చింతపండు నవీన్ కుమార్ అలియాస్ తీన్మార్ మల్లన్న ఇటీవల తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమైన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై ఆగ్రహించిన తెలంగాణ జాగృతి కార్యకర్తలు నిన్న ఉదయం మేడిపల్లిలోని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయంపై దాడికి దిగారు.కవిత చేస్తున్న బీసీ ఉద్యమాన్ని మల్లన్న తప్పుబడుతూ వ్యాఖ్యలు చేశారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యాలయంలో ఫర్నీచర్, కిటికీ అద్దాలను ధ్వంసం చేశారు. ఇరువర్గాల మధ్య ఘర్షణ, తోపులాట జరిగింది. ఈ క్రమంలో ఆందోళనకారులను అడ్డుకునేందుకు తీన్మార్ మల్లన్న గన్ మెన్ గాల్లోకి ఆరు రౌండ్లు కాల్పులు జరిపినట్లు సమాచారం. ఈ ఘటనలో జాగృతి కార్యకర్త సాయికి బుల్లెట్ గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న మేడిపల్లి పోలీసు సిబ్బంది అక్కడకు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనపై ఇరువర్గాలు పోలీసులకు ఫిర్యాదులు చేసుకున్నాయి.తొలుత తీన్మార్ మల్లన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. తెలంగాణ జాగృతి కార్యకర్తలు కవిత ప్రేరణతో తమపై దాడికి దిగారని, ఆస్తిని ధ్వంసం చేసి తనను హత్య చేసేందుకు యత్నించారని తీన్మార్ మల్లన్న ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై ఐపీసీ 147, 148, 452, 307, 427, 506, 353 రెడ్ విత్ 149, 109 సెక్షన్లతో పాటు బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.మరోవైపు జాగృతి కార్యకర్త లింగమయ్య అలియాస్ అశోక్ యాదవ్ ఫిర్యాదు మేరకు తీన్మార్ మల్లన్నపై కేసు నమోదు అయింది. మల్లన్న వ్యాఖ్యలపై ప్రశ్నించేందుకు క్యూన్యూస్ కార్యాలయం వద్దకు వెళ్లగా, మల్లన్న వర్గం తమపై దాడి చేసి కత్తులు, తుపాకులతో మహిళలను బెదిరించారని, మర్యాదకు భంగం కలిగించారని ఆరోపించారు. దీనిపై 354 బీ, 307, 506, 147, 148, ఆర్మ్స్ యాక్ట్ 25, 27 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

## వేములవాడలో కూల్చివేతలు? ఉద్రిక్తత

వేములవాడ

వేములవాడలో రెండో బ్రిడ్జి నిర్మాణం కోసం తిప్పాపురం బస్టాండ్ ఎదురుగా ఉన్న నిర్మాణాల తొలగింపును నిర్వాసితులు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. వారిని పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులకు నిర్వాసితులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఒక మహిళ స్పృహతప్పి పడిపోయింది. అధికారులను దూషిస్తు ప్రభుత్వానికి శాపనార్థాలు పెట్టింది. మహిళను అదుపులోకి తీసుకున్నారు. బలవంతంగా ఖాళీ చేయించడంపై నిర్వాసితులు ఆగ్రహం వ్యక్తం చేసారు. నష్టపరిహారం ఇవ్వకుండా దౌర్జన్యంగా కూల్చివేయడం ఏంటని నిలదీసారు. స్వచ్ఛందంగా తొలగించేందుకు సిద్ధమైనప్పటికి దౌర్జన్యంగా కూల్చివేస్తున్నారని ఆందోళన పడ్డారు. వేములవాడ లో రోడ్డు అడ్డంగా ఉన్న నిర్మాణాల తొలగింపుకు 15 రోజుల క్రితమే అధికారులు నోటీసులు జారీ చేసారు. నోటీసుల గడువు ముగియడంతో 30 ఇళ్ళ కూల్చివేతలు ప్రారంభించారు. తమకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండానే ఇళ్లను కూల్చుతున్నారని బాధితుల ఆవేదన. కూల్చివేతలకు ముందే పరిహారం కోర్టులో జమ చేసినట్లు అధికారులు వెల్లడించారు. కూల్చివేతలను నిరసిస్తూ హోర్డింగ్ ఎక్కి నిర్వాసితుడు ఆందోళనకు దిగాడు.జ

## రాగట్లపల్లిలో చిరుత సంచారం

రాజన్న సిరిసిల్ల

ఎల్లారెడ్డిపేట మండలం రాగట్లపల్లి శివారులో చిరుతపులి సంచారం కలకలం రేపింది. చిరుత సంచరించిన ఆనవాళ్లతో స్థానికులు భయాందోళనలో పడ్డారు. గ్రామస్తులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు సూచించారు.

## అవనిగడ్డలో మధ్యవర్తిత్వ అవగాహన ర్యాలీ

అవనిగడ్డ

సుప్రీంకోర్టు ఆదేశాలతో అవనిగడ్డలో మధ్యవర్తిత్వ అవగాహన ర్యాలీ నిర్వహించారు. చిన్న కేసులు మధ్యవర్తిత్వంతో పరిష్కరించుకోవాలని : జస్టిస్ అరుణ అన్నారు. మధ్యవర్తిత్వ కార్యక్రమ ప్రయోజనాలు వివరించారు. జిల్లా ఆరో అదనపు కోర్టు ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు.

## ఆది శ్రీను నిన్ను గెలిపిస్తే నా కొంప గంగలో కలుపుతవా

వేములవాడఇది దొంగ గవర్నమెంట్, లంగ గవర్నమెంట్.. ఈ గవర్నమెంట్ నాశనం అయిపోను. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిన్ను గెలిపిస్తే నా కొంపను కూల్చివేస్తావా అని ఒక మహిళా శాపనార్థాలు పెట్టింది. నష్టపరిహారం ఇవ్వకుండా వేములవాడలో అధికారులు అర్ధరాత్రి దుకాణాలను కూల్చివేసారని ఆరోపించింది. వేములవాడ పట్టణంలోని మూలవాగుపై నిర్మిస్తున్న రెండో వంతెన కోసం ఇరువైపుల షాపులను కూల్చివేసారు. ఎలాంటి పరిహారం ఇవ్వకుండా ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేసారని అన్నాది.



# లార్డ్స్‌లో ఇంగ్లాండ్ 'మైండ్‌గేమ్ స్టార్ట్'..

లార్డ్స్ వేదికగా జరుగుతోన్న టెస్టు మ్యాచ్‌లో గెలిచేందుకు ఇంగ్లాండ్ కుయుక్తులను ప్రదర్శిస్తోంది. ఐదో రోజు ఆట మిగిలిన నేపథ్యంలో భారత్ గెలిచేందుకు మరో 135 పరుగులు మాత్రమే అవసరం. ఇంగ్లాండ్ నిర్దేశించిన 193 పరుగుల లక్ష్య ఛేదనలో టీమ్‌ఇండియా 58/4 స్కోరుతో కొనసాగుతోంది. ముగ్గురు ప్రధాన బ్యాటర్లు యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, కరుణ్ నాయర్ వికెట్లను భారత్ చేజార్చుకుంది. నైట్ వాచ్‌మన్‌గా వచ్చిన ఆకాశ్ దీప్ ఆఖర్లో పెవిలియన్‌కు చేరాడు. అయితే, భారత్ రెండో ఇన్నింగ్స్ సమయంలో ఇంగ్లాండ్ 'మైండ్‌గేమ్' మొదలుపెట్టింది.

తొలుత కెప్టెన్‌పై స్లెడ్జింగ్

తొలి రెండు టెస్టుల్లో డబుల్ సెంచరీలతో శతకాలను బాదిన భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఇప్పటికే 600ం పరుగులు చేశాడు. రెండో టెస్టు గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. అలాంటి గిల్ మూడో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు వచ్చినప్పటినుంచి ఇంగ్లాండ్ ఆటగాళ్లు తమ నోటికి పనిజెప్పారు. ఆతిథ్య జట్టు సారథి బెన్ స్టోక్స్ ఇంకాస్త ముందుకెళ్లి 'ఈ సిరీస్‌తో అయిపోయావు. ఇప్పటికే 600ం స్కోరు చేశావు. ఇతడికి ఇవి సరిపోతాయి' అని స్లెడ్జింగ్ చేశాడు. ఆ తర్వాత కాసేపటికి కార్స్ బౌలింగ్‌లో గిల్ (6) ఎల్బీగా పెవిలియన్‌కు చేరాడు. డీఆర్‌ఎస్ తీసుకున్నా ఫలితం లేదు. దీంతో ఇంగ్లాండ్ ఆటగాళ్లు మరింత రెచ్చిపోయి సంబరాలు చేసుకున్నారు.

'చప్పట్ల'కు చప్పట్లు..

మూడోరోజు చివరి ఐదు నిమిషాల ఆట గుర్తుంది కదా.. ఇంగ్లాండ్ ఓపెనర్ జాక్ క్రాలీ టైమ్ వేస్ట్ చేయడంపై భారత్ తీవ్ర అసహనం వ్యక్తంచేసింది. ఫిజియోను పిలిపించిన క్రాలీని వెటకారంగా చప్పట్లతో టీమ్‌ఇండియా ప్లేయర్లు ట్రోల్ చేశారు. దానిని దృష్టిలోపెట్టుకున్న ఇంగ్లాండ్ కెప్టెన్ స్టోక్స్ నాలుగో రోజు ఆఖర్లో ఆకాశ్‌దీప్ వైద్యసాయం తీసుకోవడంపై స్పందించాడు. నాన్‌స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్న కేఎల్ వద్దకు వచ్చి చప్పట్లు కొట్టి ఏదో అన్నాడు. ఇక లార్డ్స్‌కు వచ్చిన ఇంగ్లాండ్ అభిమానులు ఊరుకుంటారా? తమ జట్టును ప్రోత్సహించేలా వారూ చప్పట్లు కొట్టారు. దీంతో నాలుగో రోజు 'మీ ఆటగాళ్లు చేసిన దానికి ఏం చేస్తారు' అని సోషల్ మీడియాలో టీమ్‌ఇండియా ఫ్యాన్స్ ప్రశ్నల వర్షం కురిపించారు. చివరి ఓవర్ నాలుగో బంతికి ఆకాశ్ దీప్ వికెట్ తీసిన స్టోక్స్ సంబరాలు కాస్త శ్రుతి మించాయి.

# ఆంధ్ర ప్రీమియర్ లీగ్ వేలం.. ఎవరెవరు ఎంత ధర పలికారంటే?




విశాఖపట్నం: ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (%ూఅనస్త్రతీఖ ూతీవఎఱవతీ ూవఴస్త్రబవ%) లీగ్ సీజన్ 4 కోసం ఆటగాళ్ల వేలం ప్రక్రియ విశాఖపట్నంలోని ఓ హోటల్‌లో ప్రారంభమైంది. ఈసారి వేలంలో ఏడు జట్లు బరిలోకి దిగాయి. అవే రాయల్స్ ఆఫ్ రాయలసీమ, భీమవరం బుల్స్, సింహాద్రి వైజాగ్ లయన్స్, తుంగభద్ర వారియర్స్, విజయవాడ సన్‌షైనర్స్, కాకినాడ కింగ్స్, అమరావతి రాయల్స్. దాదాపు 500 మంది క్రీడాకారులు వేలంలోకి వస్తున్నారు. ఒక జట్టులో గరిష్ఠంగా 20 మందిని, కనిష్ఠంగా 18 మందిని తీసుకోవచ్చు. ఒక్కో గ్రూపు గరిష్ఠంగా ?45 లక్షలు ఖర్చు చేయొచ్చు.

ఇక వేలానికి ముందు ఏడు జట్లు మొత్తంగా ఎనిమిది మంది ఆటగాళ్లను రిటైన్ చేసుకున్నాయి. వారిలో కేఎస్ భరత్ (కాకినాడ కింగ్స్), నితీశ్ కుమార్ రెడ్డి (భీమవరం బుల్స్), హనుమ విహారి (అమరావతి రాయల్స్), రికీ భుయ్ (సింహాద్రి వైజాగ్ లయన్స్), షేక్ రషీద్ (రాయల్స్ ఆఫ్ రాయలసీమ), అశ్విన్ హెబ్బార్ (విజయవాడ సన్‌షైనర్స్), శశికాంత్, స్టీఫెన్ (తుంగభద్ర వారియర్స్) ఉన్నారు.

వేలంలో ఎవరెంత ధర పలికారంటే?(?2 లక్షలకు పైబడిన)

పైల అవినాశ్ - ?11.5 లక్షలు (రాయల్స్ ఆఫ్ రాయలసీమ)

పీవీ సత్యనారాయణ రాజు - ?9.8 లక్షలు (భీమవరం బుల్స్)

త్రిపురాన విజయ్ - ?7.55 లక్షలు (సింహాద్రి వైజాగ్ లయన్స్)

సౌరభ్ కుమార్ - ?8.8 లక్షలు (తుంగభద్ర వారియర్స్)

వై.పృథ్వీరాజ్ - ?8.05 లక్షలు (విజయవాడ సన్‌షైనర్స్)

జి.మనీష్ - ?3.45 లక్షలు (కాకినాడ కింగ్స్)

ఎం.ధీరజ్ కుమార్ - ?6.5 లక్షలు (విజయవాడ సన్‌షైనర్స్)

పి.తపస్వి - ?5.3 లక్షలు (కాకినాడ కింగ్స్)

బి.వినయ్ కుమార్ -?7.5 లక్షలు (అమరావతి రాయల్స్)

కె.కరణ్ శిందే - ?3.5 లక్షలు (అమరావతి రాయల్స్)

ఎం.వంశీ కృష్ణ - ?6.5 లక్షలు (విజయవాడ సన్‌షైనర్స్)

పి.గిరినాథ్ రెడ్డి - ?10.5 లక్షలు (రాయల్స్ ఆఫ్ రాయలసీమ)

బి. యశ్వంత్ - ?6.5 లక్షలు (సింహాద్రి వైజాగ్ లయన్స్)

ఎస్‌డీఎన్ వర ప్రసాద్ -?9.5 లక్షలు (అమరావతి రాయల్స్)

ఎ.లలిత్ మోహన్ - ?3.25 లక్షలు (విజయవాడ సన్‌షైనర్స్)

కేపీ సాయి రాహుల్ - ?4.75 లక్షలు (కాకినాడ కింగ్స్)

కె.సుదర్శన్ - ?3.25 లక్షలు (కాకినాడ కింగ్స్)

ఎం.హరి శంకర్ రెడ్డి - ?4.5 లక్షలు (భీమవరం బుల్స్)

ఎం.హేమంత్ రెడ్డి - ?8.5 లక్షలు (భీమవరం బుల్స్)

ఎస్.ధ్రువ కుమార్ రెడ్డి - ?3 లక్షలు (రాయల్స్ ఆఫ్ రాయలసీమ)

టి.వరుణ్ సాత్విక్ - ?2.2 లక్షలు (తుంగభద్ర వారియర్స్)

కె.హనీశ్ వీర రెడ్డి - ?4.2 లక్షలు (సింహాద్రి వైజాగ్ లయన్స్)

ఎం.అభిషేక్ రెడ్డి - ?4.4 లక్షలు (సింహాద్రి వైజాగ్ లయన్స్)

సీఆర్ జ్ఞానేశ్వర్ - ?4.2 లక్షలు (తుంగభద్ర వారియర్స్)

జి. రోహిత్ - ?4.8 లక్షలు (తుంగభద్ర వారియర్స్)

డీబీ ప్రశాంత్ కుమార్ - ?2.2 లక్షలు (తుంగభద్ర వారియర్స్)

షేక్ కమరుద్దీన్ - ?5.2 లక్షలు (కాకినాడ కింగ్స్)

జె.సాకేత్ రామ్ - ?2.2 లక్షలు (రాయల్స్ ఆఫ్ రాయలసీమ)

వై.వాసు - ?2.2 లక్షలు (విజయవాడ సన్‌షైనర్స్)

ఎస్‌హెచ్ శ్రీనివాస్ - ?2 లక్షలు (కాకినాడ కింగ్స్)

కేఎస్‌ఎన్ రాజు - ?2.2 లక్షలు (విజయవాడ సన్‌షైనర్స్)

కె.మహీప్ కుమార్ - ?3.2 లక్షలు (తుంగభద్ర వారియర్స్)

ఎస్.ఆశిష్ - ?2.6 లక్షలు (రాయల్స్ ఆఫ్ రాయలసీమ)

ఎస్‌వీ రాహుల్ - ?3 లక్షలు (అమరావతి రాయల్స్)

గిరీశ్ కుమార్ రెడ్డి - ?2.2 లక్షలు (సింహాద్రి వైజాగ్ లయన్స్)

లేఖాజ్ రెడ్డి - ?2.4 లక్షలు (కాకినాడ కింగ్స్)

పి.పాండురంగ రాజు - ?2 లక్షలు (అమరావతి రాయల్స్)

# గత 110 ఏళ్ల టెస్టు చరిత్రలో టాప్ బౌలర్‌గా బోలాండ్.. ఐదో స్థానంలో బుమ్రా

ౖ: వెస్టిండీస్‌తో జరుగుతున్న మూడో టెస్టు మ్యాచ్‌లో ఆస్ట్రేలియా



పేసర్ స్కాట్ బోలాండ్ (%ూఛశీ దీశీశ్రీఖఱఎ%) అరుదైన ఘనత సాధించాడు. విండీస్‌పై తొలి ఇన్నింగ్స్‌లో బోలాండ్ 13.1 ఓవర్లు వేసి 34 పరుగులు ఇచ్చి 3 వికెట్లు తీశాడు. దీంతో 1915 తర్వాత టెస్టు క్రికెట్ చరిత్రలో (కనీసం 2000 బంతులు వేసిన) అత్యంత బెస్ట్ బౌలింగ్ ఎకానమీతో బంతు లేసిన బౌలర్‌గా నిలిచాడు. ప్రస్తుతం అతడి బౌలింగ్ యావరేజీ 17.33. ఓవరాల్‌గా టెస్టు చరిత్రలో బోలాండ్ కంటే ముందు ఏడుగురు మాత్రమే ఉన్నారు. వీరిలో ఆరుగురు 1900 సంవత్సరం కంటే ముందు కాగా.. ఇంగ్లాండ్ బౌలర్ జీఏ లోమన్ 10.75 నగటుతో టాప్‌లో కొనసాగుతున్నాడు. 1900 తర్వాత ఇంగ్లాండ్‌కే చెందిన బర్న్స్ మాత్రమే (1901-1914) బోలాండ్ కంటే ముందుండటం గమనార్హం. బర్న్స్ బౌలింగ్ నగటు 16.53. ఈ జాబితాలో భారత పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా 19.48 సగటుతో ఐదో స్థానంలో ఉన్నాడు.

ఆసక్తికరంగా మూడో టెస్టు..

బౌలింగ్‌కు అనుకూలించిన కింగ్‌స్టన్ పిచ్‌పై విండీస్ - ఆసీస్ మూడో టెస్టు ఆసక్తికరంగా మారింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 225 పరుగులకు ఆలౌట్ కాగా.. ఆతిథ్య జట్టు కూడా మొదటి ఇన్నింగ్స్‌లో 143 పరుగులకే కుప్పకూలింది. దీంతో ఆసీస్‌కు 82 పరుగుల ఆధిక్యం లభించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో విండీస్ బౌలర్ల దెబ్బకు ఆస్ట్రేలియా తడబాటుకు గురైంది. రెండోరోజు ఆట ముగిసే సమయానికి 99 పరుగులకే ఆరు వికెట్లను కోల్పోయింది. ప్రస్తుతం క్రీజ్‌లో కామెరూన్ గ్రీన్ (42బి), పాట్ కమిన్స్ (5బి) ఉన్నారు. మొత్తం ఆధిక్యం 181 పరుగులకు చేరింది. అల్జారీ జోసెఫ్ 3, షమర్ జోసెఫ్ 2 వికెట్లు తీశారు.

# లార్డ్స్‌లో భారత్ గెలిస్తే.. క్రెడిట్ అంతా అతడికే: అనిల్ కుంబ్లే



లార్డ్స్ వేదికగా ఇంగ్లాండ్‌పై మూడో టెస్టులో గెలిచేందుకు భారత్ ముందు ఓ అద్భుత అవకాశం ఉంది. చేతిలో ఆరు వికెట్లు ఉన్న టీమ్‌ఇండియా మరో 135 పరుగులు చేస్తే విజయం సొంతమవుతుంది. ఐదు టెస్టుల సిరీస్‌లో 2-1 ఆధిక్యంలోకి దూసుకెళ్లొచ్చు. అలా జరగాలంటే మాత్రం ఇప్పటికే క్రీజ్‌లో పాతుకుపోయిన కేఎల్ రాహుల్ చివరివరకూ ఆడాలని భారత స్పిన్ దిగ్గజం అనిల్ కుంబ్లే వ్యాఖ్యానించాడు. ఒకవేళ ఈ టెస్టులో చివరివరకూ వచ్చి గెలిచినా సరే ఆ క్రెడిట్ అంతా కేఎల్‌దేనని తెలిపాడు. అందుకే, రాహుల్ యాంకర్ పాత్ర పోషించాలని.. మిగతా బ్యాటర్లు రాణిస్తే ఛేదన పెద్ద కష్టమేం కాదని వెల్లడించాడు.

"లార్డ్స్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లోనూ కేఎల్ రాహుల్ మెయిన్ పర్సన్. ఇంగ్లాండ్‌పై విజయం సాధించాలంటే అతడు వికెట్ ఇవ్వకూడదు. భారత్‌కు కేవలం శుభారంభం ఇవ్వడమే కాకుండా.. చివరివరకూ ఉండాలి. జో రూట్‌లా నిలకడగా ఆడుతున్న కేఎల్‌కు మంచి ఛాన్స్ వచ్చింది. క్రిస్ వోక్స్ చేతిలో నుంచి బంతి చేజార్చింది. అప్పట్నుంచి కేఎల్ మరింత జాగ్రత్తగా ఆడటం మనం చూశాం. తొలి ఇన్నింగ్స్‌లోనూ ఇలాంటి ఆటతీరే ప్రదర్శించాడు" అని కుంబ్లే వెల్లడించాడు. బౌలర్లు వికెట్లు తీసినా.. క్లిష్టమైన పిచ్‌పై పరుగులు చేసినా కేఎల్‌కే క్రెడిట్ ఇస్తానని కుంబ్లే వ్యాఖ్యానించాడు. తొలి ఇన్నింగ్స్‌లో కేఎల్ సెంచరీ చేసిన సంగతి తెలిసిందే.

కేఎల్‌తోపాటు పంత్ కూడా..: నాజర్ హుస్సేన్

"ఇంగ్లాండ్ బౌలర్ల ముందు చాలా కఠిన సవాల్ ఉంది. కేఎల్ రాహుల్‌తోపాటు రిషభ్ పంత్ చాలా ప్రమాదకరం. ఆస్ట్రేలియాలో అతడు ఎలా ఆడాడో చూశాం. అతడిపై ఒత్తిడి అనేది ప్రభావం చూపించదు. వాటన్నింటినీ చిత్తు చేసేయగలడు. వీరిద్దరూ క్రీజ్‌లో ఉన్నంతసేపూ మా బౌలర్లు ఒత్తిడిలోనే ఉంటారు. కేఎల్ కామ్‌గా ఓ లెక్క ప్రకారం పరుగులు చేసుకుంటూ పోతే.. రిషభ్ పంత్ మాత్రం దూకుడుగా ఆడేస్తాడు. ఈ టెస్టు సిరీస్‌లోనూ అతడి బ్యాట్ నుంచి వచ్చిన ఎంటర్‌టైన్‌మెంట్‌ను మనం చూశాం. ఇంగ్లాండ్ బ్రేక్ చేయాల్సిన పార్టనర్‌షిప్ ఇదే. లేకపోతే ఓటమి తప్పదు. ఇప్పటికైతే భారత్ వైపే 52-48 శాతంతో ఉందనిపిస్తోంది. లార్డ్స్‌లో భారత అభిమానులు భారీగానే ఉంటారు. ఇలాంటప్పుడు భావోద్వేగాలను నియంత్రించుకొని ఆడితే ఫలితం సానుకూలంగా వస్తుంది" అని ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ నాజర్ హుస్సేన్ తెలిపాడు.

# ఊరిస్తోంది.. అందుతుందా?

టీమ్‌ఇండియా ఓ గొప్ప అవకాశాన్ని సృష్టించుకుంది. లార్డ్స్‌లో విజయం ఊరిస్తోంది. లక్ష్యం చిన్నదే.. 193 పరుగులు మాత్రమే. కానీ ఆ కాస్త ఛేదనే కష్టంగా కనిపిస్తోంది. ఆ కొద్ది లక్ష్యమే కొండలా అనిపిస్తోంది. సూపర్ బౌలింగ్‌తో రెండో ఇన్నింగ్స్‌లో ఆతిథ్య జట్టును తక్కువకే ఆలౌట్ చేసిన టీమ్‌ఇండియా.. ఛేదనలో తడబడుతోంది. 58 పరుగులకే నాలుగు వికెట్లు చేజార్చుకుంది. నెగ్గాలంటే ఇంకా 135 పరుగులు చేయాలి. అది తేలిక కాదని అర్థమవుతోంది. ఆఖరి రోజు చాలా కష్టపడాల్సిందే. మరి టీమ్‌ఇండియా పోరాడుతుందా? అవకాశాన్ని అందిపుచ్చుకుంటుందా?

లండన్ : భారత్-ఇంగ్లాండ్ (%×అఎఖ జం జుఅస్త్రశ్రీఖఅఎ%) మూడో టెస్టు రసవత్తర ముగింపు దిశగా సాగుతోంది. 193 పరుగుల చిన్న లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్.. నాలుగో రోజు, ఆదివారం ఆట ముగిసే సమయానికి 58 పరుగులకే 4 వికెట్లు కోల్పోయింది. రాహుల్ (33 బ్యాటింగ్‌బీ 47 బంతుల్లో 6ఐ4) పోరాడుతున్నాడు. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 2/0తో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లాండ్.. 192 పరుగులకే ఆలౌటైంది. వాషింగ్టన్ సుందర్ (4/22), సిరాజ్ (2/31), బుమ్రా (2/38) ఆతిథ్య జట్టు పతనాన్ని శాసించారు. రూట్ (40బీ 96 బంతుల్లో 1ఐ4) టాప్ స్కోరర్. చివరి రోజు తొలి గంటలో రాహుల్, పంత్ ఎలా ఆడతారన్నదే మ్యాచ్‌లో కీలకం కానుంది.లక్ష్యం చిన్నదే అయినా.. ఛేదన అంత తేలిక కాదని భారత్‌కు త్వరగానే అర్థమైంది. ఇంగ్లాండ్ పేసర్లు పదునైన పేస్‌తో పరీక్షించారు. రెండో ఓవర్లోనే జైస్వాల్ (0)ను ఔట్ చేయడం ద్వారా ఆర్చర్ పతనాన్ని ఆరంభించాడు. ఇంగ్లిష్ బౌలర్లు ఇబ్బంది పెడుతున్నా రాహుల్ , కరుణ్ నాయర్ (14) నిలవడంతో ఓ దశలో భారత్ 41/1తో కుదురుకున్నట్లే కనిపించింది. కానీ 17 పరుగుల వ్యవధిలోనే మూడు వికెట్లు కోల్పోయి చిక్కుల్లో పడింది. కార్స్ తన వరుస ఓవర్లలో కరుణ్, గిల్ (6)లను వికెట్ల ముందు దొరకబుచ్చుకుని భారత్‌ను దెబ్బతీశాడు. నాలుగో రోజు ఆఖరి ఓవర్లో నైట్ వాచ్‌మన్ ఆకాశ్‌దీప్ (1)ను స్టోక్స్ బౌల్డ్ చేశాడు. ఆదివారం ఇంగ్లిష్ పేసర్లను ఎదుర్కొని నిలవడం భారత బ్యాటర్లకు సవాలే.

# గోళ్లు పగుళ్లు పగులుతున్నాయా? ఇలా చేయండి

చర్మానికి ఇచ్చే ప్రాధాన్యం గోళ్లకు మాత్రం ఇవ్వరు చాలామంది. ముఖ్యంగా చలికాలంలో గోళ్లను సరిగ్గా పట్టించుకోకపోతే పగుళ్లు వస్తాయి, పొడిబారడం, పెళుసుగా మారడం సర్వసాధారణం. కాబట్టి చేతులు శుభ్రం చేసుకున్న ప్రతిసారీ హ్యాండ్ క్రీమ్ లేదా లోషన్ రాసుకోవాలి. దీంతోపాటు ట్రైగ్లిసరిన్, టైరోసిన్, లిపిడ్స్, విటమిన్స్ ఎక్కువగా ఉండే మాయిశ్చరైజింగ్ క్రీమ్ వాడాలి. అవి చేతులతో పాటు గోళ్లనూ హైడ్రేట్ చేస్తాయి. అలాగే రాత్రిళ్లు కొబ్బరి లేదా బాదం నూనెతో చేతి వేళ్లు, గోళ్లకు మర్దన చేయాలి.

ఇంటి పనులు చేసేటప్పుడు చేతికి గ్లౌజులు వేసుకుంటే గోళ్లు పాడవకుండా ఉంటాయి. వేడినీళ్లతో స్నానం చేసే ముందు గోళ్లకు కొబ్బరి నూనె లేదా మాయిశ్చరైజర్ పూయాలి. గోళ్లు మరీ పొడవుగా



పెరగకుండా తరచూ కత్తిరించాలి. గోళ్లు కత్తిరించాక చివర్లను నునుపుగా చేయాలి. వీటన్నిటితో పాటు రోజుకు కనీసం నాలుగు లీటర్ల నీళ్లు తాగాలి. నిత్యం ప్రొటీన్, క్యాల్షియం, విటమిన్స్‌తో నిండిన ఆహారం తీసుకోవాలి.

# ఈ గింజలతో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు సొంతం!

న్యూఢిల్లీ : అద్భుత ఆరోగ్య ప్రయోజనాలను అందించే సూపర్ సీడ్స్‌గా చియా సీడ్స్ ఆదరణ పొందుతున్నాయి. ప్లాంట్ ఆధారిత ప్రొటీన్‌కు చియా గింజలను మించినవి లేకపోవడంతో శాకాహారులు వీటిని అమితంగా ఇష్టపడుతున్నారు. బ్రేక్‌ఫాస్ట్‌లో భాగంగా వీటిని సులభంగా డైట్‌లో భాగం చేసుకోవచ్చు.

శాకాహారుల ప్రొటీన్ అవసరాలను తీర్చడంలో చియా గింజలు ముందుటాయి. 28 గ్రాముల చియా సీడ్స్‌లో 5.6 గ్రాముల ప్రొటీన్ లభిస్తుంది. శరీరానికి కావలసిన ప్రొటీన్‌ను చియా సీడ్స్ అందిస్తాయి. దీనికి తోడు ఎముకలు, కండరాల పటిష్టం, ఎదుగుదలకు ఇవి తిరుగులేని ఔషధంగా పనిచేస్తాయి. చియా సీడ్స్‌లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉండటంతో బ్రెయిన్ హెల్త్‌కు విశేషంగా పనిచేస్తాయి.

చియా సీడ్స్‌ను మితంగా తింటే



కడుపునిండిన భావన కలిగి బరువు నియంత్రణలో ఉండేందుకు దోహదపడతాయి. 28 గ్రాముల చియా సీడ్స్‌లో 11.2 గ్రాముల ఫైబర్ ఉండటంతో జీర్ణ ప్రక్రియ సజావుగా సాగి మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఇది మెటబాలిజం మెరుగుదలకు, జీర్ణవ్యవస్థ సజావుగా పనిచేసేందుకు ఉపకరిస్తుంది.

# ఉదయాన్నే ఈ ద్రావణం తాగితే అదుపులో డయాబెటిస్..!

) మనం కొత్తిమీర వాడినంతగా మెంతి గింజలను వాడం. ఎందుకంటే ఇవి కొంచెం చేదుగా ఉండటమే ప్రధాన కారణం. ఇవి రుచిని పెంచడంతో పాటు మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. వంటింట్లో దొరికే ఈ గింజలతో ఎన్నో వ్యాధులను నయం చేసుకోవచ్చు. ఇది ఔషధం మొదలుకొని సౌందర్య సాధనం వరకు అన్ని రకాల ఉత్పత్తుల తయారీలో ఉపయోగిస్తుంటారు. మెంతి గింజల్లో విటమిన్ సి, బి1, బి2, కాల్షియం వంటి శరీరానికి కావాల్సిన ఎన్నో రకాల పోషకాలు ఉన్నాయి. ఇవి చర్మం మెరిసేలా చేయడంతోపాటు జుట్టు పెరిగేందుకు ఉపయోగపడుతుంది. ఉదయం పూట పరిగడుపున మెంతి గింజల నీటిని తాగడం వల్ల శరీరంలోని మలినాలను బయటకు పంపుతుంది. అలాగే మధుమేహం, మలబద్ధకం వంటి సమస్యలను అదుపులో ఉంచుకోవచ్చు.



మెంతి ద్రావణం తయారు ఎలా?

మెంతి నీరు తయారు చేయడానికి 10 నిమిషాల సమయం పడుతుంది. ఒకటి, ఒకటిన్నర చెంచాల మెంతి గింజలను తీసుకుని రాత్రంతా నీటిలో నానబెట్టాలి. ఉదయాన్నే ఈ నీటిని ఫిల్టర్ చేయాలి. అనంతరం ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగాలి. వడగట్టగా మిగిలిన మెంతి గింజలను విసిరేయకుండా వంటల్లో వాడుకోవచ్చు లేదా తినొచ్చని గుర్తుంచుకోండి. మెంతులు వేడి చేస్తాయి. అందుకని గర్భిణులు వైద్యుల సలహా మేరకు మాత్రమే తినాలి.

మెంతి ద్రావణంతో ప్రయోజనాలు

బరువు తగ్గించడం

మెంతి కూరలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మన శరీరం బరువు తగ్గించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

చర్మం, జుట్టు ఆరోగ్యం

మెంతి గింజల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ప్రభావవంతంగా ఉంటాయి. వీటిని వివిధ సౌందర్య సాధనాల తయారీలో కూడా ఉపయోగిస్తారు. మెంతి ఆకుల్లో ఉండే ప్రొటీన్ జుట్టు రాలడాన్ని నివారిస్తుంది.

కడుపు నొప్పులు

మెంతి నీరు జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. కడుపు సంబంధ సమస్యలు ఉన్నట్లయితే ఖచ్చితంగా మెంతి నీరు తాగడం అలవాటు చేసుకోవాలి.

గుండెకు మంచిది

మెంతి గింజల నీరు గుండెలో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది. అలాగే, కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుతుంది.

మధుమేహానికి చెక్

పురాతన కాలం నుంచి మధుమేహాన్ని నియంత్రించేందుకు మెంతి గింజలను వాడుతుంటారు. ప్రతీ నిత్యం మెంతి నీరు తీసుకోవడం వల్ల మధుమేహం అదుపులో ఉంటుంది. మెంతి గింజల్లో ఉండే అమైనో ఆమ్లాలు రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడంలో సహాయపడతాయి. మెంతి గింజ నీటిని నిత్యం 3 సార్లు తీసుకుంటే చాలా వరకు డయాబెటిస్ అదుపులో ఉంటుంది.

# చూడ్డానికి క్యాబేజిలా ఉండే వీటిని తింటే ఆరోగ్యానికి ఇన్ని లాభాలుంటాయా!

బ్రసెల్స్ స్ప్రౌట్స్ చూడటానికి చిన్నచిన్న క్యాబేజీల్లా అనిపిస్తాయి. వీటికి ఆ పేరు బెల్జియం దేశపు రాజధాని బ్రసెల్స్ మీదుగా వచ్చింది. క్యాబేజి, కాలిఫ్లవర్, కేల్, కాలర్డ్ గ్రీన్స్, బ్రకోలీ కుటుంబానికి చెందింది. బ్రసెల్స్ స్ప్రౌట్స్ పోషకాలకు గనులు. క్యాలరీలు తక్కువ. విటమిన్ కె, ఫోలియేట్, క్యాల్షియం, ఐరన్, పొటాషియం అధికంగా ఉంటాయి.

బ్రసెల్స్ స్ప్రౌట్స్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే అధిక రక్తపోటు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, గుండె వ్యాధులు లాంటి ఆరోగ్య సమస్యల నుంచి దూరంగా ఉండవచ్చని చెబుతారు నిపుణులు. వీటిలో అధిక మొత్తంలో ఉండే కెరోటినాయిడ్ల కారణంగా కండ్లు ఆరోగ్యంగా ఉంటాయి.



ఉదర, మూత్రపిండ, ఊపిరితిత్తులు, ప్రొస్టేట్, రొమ్ము, మూత్రాశయ క్యాన్సర్ల నుంచీ రక్షణ లభిస్తుంది.

# డెల్మిక్రాన్.. డెల్టా, ఒమిక్రాన్ కంటే ఇది ప్రమాదకరమా?


ఒమిక్రాన్ భయాలు ఒకవైపు కొనసాగుతుండగానే.. 'డెల్మిక్రాన్' పేరిట మరో కొత్త రూపాంతరం చాప కింద నీరులా విస్తరిస్తున్నది. అమెరికా, బ్రిటన్‌లో రోజుకు సగటున లక్షకు పైగా కేసులు నమోదవ్వడానికి ఈ కొత్త వేరియంట్ కూడా కారణమని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఏమిటీ డెల్మిక్రాన్?

కరోనా వేరియంట్లు డెల్టా, ఒమిక్రాన్ కలయికతో ఏర్పడినదే 'డెల్మిక్రాన్'. డెల్టా, ఒమిక్రాన్‌తో పోలిస్తే, ఇది మరింత వేగంగా వ్యాపిస్తున్నట్టు అంచనా వేస్తున్నారు. 'డెల్మిక్రాన్‌లో రెండు స్పైక్ ప్రొటీన్లు ఉన్నాయి. ఒకటి డెల్టాది కాగా, మరొకటి ఒమిక్రాన్‌ది' అని కొవిడ్-19 కట్టడికి మహారాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ సభ్యుడు డాక్టర్ శశాంక్ జోషి తెలిపారు. డెల్టా, ఒమిక్రాన్‌తో పోలిస్తే.. డెల్మిక్రాన్ మరింత వేగంగా వ్యాపిస్తున్నట్టు అనుమానం వ్యక్తం చేశారు. అమెరికా, ఐరోపాలో కేసుల పెరుగుదలకు కొత్త వేరియంటే కారణమని అంచనా వేశారు.

ప్రభావం ఎలా ఉండనున్నది?

దేశంలో బీభత్సం సృష్టించిన కరోనా సెకండ్ వేవ్‌కు ముఖ్య కారణం డెల్టా వేరియంట్. అయితే, డెల్టాతో పోలిస్తే




ఒమిక్రాన్ వ్యాప్తి ఎక్కువగా, వేగంగా ఉన్నప్పటికీ ప్రభావం మాత్రం అంతగా లేదు. అయితే, డెల్టా, ఒమిక్రాన్ వేరియంట్ల స్పైక్ ప్రొటీన్లతో ఏర్పడిన 'డెల్మిక్రాన్' ప్రభావం ఎలా ఉండబోతున్నదన్న విషయం ఇప్పుడే చెప్పలేమని నిపుణులు తెలిపారు.

దేశంలో డెల్మిక్రాన్ వ్యాపించిందా?

ప్రస్తుతం దేశవ్యాప్తంగా దాదాపు 300 ఒమిక్రాన్ కేసులు నమోదయ్యాయి. దీనికి తోడు రోజువారీ సగటు కరోనా కేసులు 7 వేలుగా రికార్డవుతున్నాయి. ఇందులో డెల్టా కేసులు కూడా ఉన్నాయి. అంటే దేశంలో రెండు వేరియంట్ల ప్రభావం ఏకకాలంలో ఉన్నదని, ఈ లెక్కన 'డెల్మిక్రాన్' కేసులు రికార్డు అయ్యే అవకాశం లేకపోలేదని నిపుణులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

డెల్మిక్రాన్ లక్షణాలు ఏమిటి?

తీవ్ర జ్వరం, నిరంతర దగ్గు, రుచి, వాసన కోల్పోవడం, తలనొప్పి, గొంతు మంట, ముక్కు కారడం

నివారణ మార్గం?

వ్యాక్సిన్ వేసుకోవడం, ముఖానికి మాస్కు ధారణ, చేతులను శుభ్రంగా ఉంచుకోవడం, భౌతికదూరం నియమాలను పాటించడం.


# చలికాలంలో బరువు పెరిగిపోతున్నారా? ఈ టిప్స్ పాటించండి

శీతాకాలంలో శరీరం, మనసు రెండూ బద్ధకంగానే ఉంటాయి. వ్యాయామం జోలికి వెళ్లడానికి మనసురాదు. దాంతో చలి గుప్పే మాసంలో చాలామంది బరువు పెరుగుతుంటారు. అధిక బరువు సమస్య రాకుండా ఉండాలంటే ఈ చిట్కాలు పాటించండి.

ఆలోచించి తినాలి: రుచి కోసం కాకుండా ఆరోగ్యానికి మేలు చేసే ఆహారం తీసుకోవాలి. ఇంట్లో తయారు చేసిన సూప్స్, యాపిల్, కివి, బ్లూబెర్రీ, బత్తాయి, నారింజ మొదలైన సిట్రస్ పండ్లతోపాటు పాలకూర, పుట్టగొడుగులు, సొరకాయలను ఆహారంలో చేర్చుకోవాలి.

అలాగే వాతావరణం ఎంత చల్లగా ఉన్నా, గోరువెచ్చని నీళ్లు తాగుతూ శరీరాన్ని హైడ్రేట్ చేసుకోవాలి. రోజుకు నాలుగైదు లీటర్ల నీళ్లు తాగాలి.

కసరత్తు తప్పనిసరి: చలికాలంలో శారీరక శ్రమ తప్పకుండా ఉండాలి. చలి నుంచి రక్షణనిచ్చే దుస్తులు ధరించి వాకింగ్, జాగింగ్ చేయాలి. జిమ్‌కు వెళ్లేవాళ్లు బద్ధకాన్ని పక్కనపెట్టి కసరత్తులు కొనసాగించాలి.



**కసరత్తు తప్పనిసరి: చలికాలంలో శారీరక శ్రమ తప్పకుండా ఉండాలి. చలి నుంచి రక్షణనిచ్చే దుస్తులు ధరించి వాకింగ్, జాగింగ్ చేయాలి. జిమ్‌కు వెళ్లేవాళ్లు బద్ధకాన్ని పక్కనపెట్టి కసరత్తులు కొనసాగించాలి.**

ధ్యానంతో..: మనసు బద్దకంగా ఉన్నప్పుడు ఏ పనిపైనా శ్రద్ధ పెట్టలేరు. అలాగే చిన్నచిన్న విషయాలకే మనసు భారంగా అనిపించొచ్చు. అందువల్ల మనసు ఉత్సాహంగా ఉండేందుకు ధ్యానం తప్పనిసరిగా చేయాలి.

# గుండెపోటు లక్షణాలను గుర్తించడం ఎలా..!

%న్యూఢిల్లీ : ప్రపంచవ్యాప్తంగా ఏటా నమోదయ్యే మరణాల్లో అత్యధిక మరణాలు గుండె పోటుతో సడన్ కార్డియాక్ అరెస్ట్ కారణంగానే సంభవిస్తున్నాయి. గుండెకు రక్త సరఫరా నిలిచిపోవడంతో ముంచుకొచ్చే కార్డియాక్ అరెస్ట్ ప్రాణాపాయ పరిస్థితికి దారితీస్తోంది. కార్డియాక్ అరెస్ట్‌ను ముందుగా గుర్తించేందుకు ఐదు లక్షణాలను గమనించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. తరచూ స్పృహ కోల్పోతుండటం గుండె వైఫల్యం, గుండె పోటుకు ముందస్తు లక్షణమని, గుండె లయ అస్తవ్యస్తం కావడం తరచూ తలతిరగడానికి సంకేతం కావచ్చని చెబుతున్నారు.

ఇది క్రమంగా కార్డియాక్ అరెస్ట్‌కు దారితీయవచ్చని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. తరచూ ఛాతీనొప్పి వస్తున్నా అశ్రద్ధ చేయరాదని శారీరక శ్రమ చేయని సమయంలో కూడా ఛాతీనొప్పి వస్తే అది కార్డియాక్ అరెస్ట్‌కు దారితీసే ప్రమాదం ఉందని చెబుతున్నారు. విశ్రాంతి సమయంలోనూ ఛాతీనొప్పి వస్తుంటే తక్షణమే వైద్యులను సంప్రదించి ఈసీజీ తీయించుకోవడం మేలు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులనూ గమనించాలి. కష్టతరమైన పనులు చేస్తున్న సమయంలో ఊపిరి ఆడని పరిస్థితి సహజమే అయినా విశ్రాంతి సమయంలోనూ శ్వాస తీసుకోవడంలో సమస్యలు ఎదురైతే వైద్యులను సంప్రదించాలి. గుండె కొట్టుకోవడంలో లయ తప్పడం వల్ల తలెత్తే గుండె దడ తరచూ వేధిస్తున్నా నిర్లక్ష్యం చేయకూడదు. శ్రమ చేయకుండా విశ్రాంతి తీసుకునే సమయంలోనూ గుండె దడగా అనిపిస్తుంటే గుండె ఆరోగ్యాన్ని పరీక్షించుకోవడం అవసరమని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy